# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
• జిల్లా బ్యూరో చీఫ్‌లు
• జిల్లా స్టాఫ్ రిపోర్టలు
• నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
• మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 220 ఆదివారం 18 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## తెలంగాణ ఇచ్చింది మేమే...
# తెచ్చింది మేమే

- పెప్పర్ స్ప్రే బారిన పడిందీ మేమే!
- పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు కేసీఆర్ ఎక్కడ ఉన్నారు?
- ప్రాణహిత - చేవెళ్ల సాధ్యమని కమిటీ చెప్పిందన్న రేవంత్ రెడ్డి
- మేడిగడ్డ బ్యారేజీ కేసీఆర్ ఆలోచనే అని విమర్శ
- దోచుకోవాలని... దాచుకోవాలనే దుర్మార్గపు ఆలోచనకు బీఆర్ఎస్ ఒడిగట్టిందని ఆరోపణ
- మేడిగడ్డ కట్టాలన్నదే కేసీఆర్ ఆలోచన: సీఎం రేవంత్ ఫైర్
- ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిందనే తెలంగాణ ఉద్యమం జరిగింది
- తెలంగాణ వచ్చాక ఆ అన్యాయం మరింతగా జరిగింది



హైదరాబాద్

తెలంగాణ ఇచ్చింది మేమే (కాంగ్రెస్)... తెచ్చింది మేమే... పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన బిల్లు పెట్టినప్పుడు పెప్పర్ స్ప్రే బారిన పడింది కూడా తమ పార్టీకి చెందిన ఎంపీలేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నీటి పారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఈ అంశంపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. నీటి పారుదల ప్రాజెక్టుల అక్రమాలకు సంబంధించి బీఆర్ఎస్ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. తప్పులను అంగీకరించాలని వారికి సూచించారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు కేసీఆర్ ఎక్కడ ఉన్నారు? అని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ వేసిన కమిటీ ప్రాణహిత - చేవెళ్ల సాధ్యమని చెప్పిందని... కానీ వాస్తవాలతో కమిటీ ఇచ్చిన నివేదికను నాటి ప్రభుత్వం తొక్కిపెట్టేసిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీ కేసీఆర్ ఆలోచనే అన్నారు. కేసీఆర్, హరీశ్ రావులు తెలంగాణకు తీరని ద్రోహం చేశారని -మిగతా3లో



## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..

- పరిశ్రమలో పనిచేస్తున్న 10 మంది కార్మికులు మృతి
- పరిశ్రమలో మొత్తం 200 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం
- పేలుడు ధాటికి బాణసంచా పరిశ్రమ పక్కనే ఉన్న రెండు భవనాలు నేలమట్టం
- రసాయన ముడి పదార్థాలను నిల్వ చేయడం వల్లే పేలుడు

-2లో

## జీఎస్ఎల్వీ-ఎఫ్14 రాకెట్ ప్రయోగం విజయవంతం



- ఇన్ శాట్-3డీఎస్ ఉపగ్రహ ప్రయోగం విజయవంతం
- శ్రీహరికోట నుంచి ఇన్ శాట్-3డీఎస్ ప్రయోగం
- ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్14 రాకెట్
- అన్ని దశలు విజయవంతం
- నిర్దేశిత కక్ష్యలోకి చేరిన ఉపగ్రహం
- శాస్త్రవేత్తలను, సిబ్బందిని అభినందించిన ఇస్రో చైర్మన్

-2లో

## తెలంగాణలో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం



- తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది
- నాకు ఆ నమ్మకం ఉంది: జాతీయ సమావేశాల్లో జేపీ నడ్డా
- అనేక ఎన్నికల్లో వరుసగా గెలుస్తూ వస్తున్నామన్న జేపీ నడ్డా
- వివిధ రాష్ట్రాల్లో వరుసగా గెలుస్తున్నామని గుర్తు చేసిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు
- ఒక్కోసారి ఓటమిలోనూ విజయం ఉంటుందని వ్యాఖ్య
- బెంగాల్‌లో 77 సీట్లు గెలుచుకున్నామన్న జేపీ నడ్డా
- తెలంగాణలో ఓటింగ్ శాతం 7.1 శాతం నుంచి 14 పెరిగి 8 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకున్నామన్న జేపీ నడ్డా


-2లో

## మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు బిగ్‌షాక్!

- ఆ రాష్ట్ర మాజీ సీఎం కమల్‌నాథ్ పార్టీని వీడనున్నట్టు సమాచారం.
- ఆయన కుమారుడు ఎంపీ నకుల్‌నాథ్‌తో కలిసి బీజేపీలో చేరే అవకాశాలు

# దద్దరిల్లిన అసెంబ్లీ
## హరీష్ రావు Vs మంత్రులు..

- కావాలనే ప్రాజెక్టులను రీ డిజైన్ చేశారు
- రీడిజైన్ పేరుతో అంచనాలు పెంచారు
- లక్షల కోట్లు వృధా చేశారు
- హరీష్‌రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు
- ఇప్పటికైనా తప్పు ఒప్పుకోండి
- సీఎం మమ్మల్ని రెచ్చగొట్టాలని చూస్తున్నారు
- సీడబ్ల్యూసీ సూచనల ప్రకారమే ప్రాజెక్టులు నిర్మించాం
- మహారాష్ట్ర ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్లకు ఒప్పుకోలేదుకే
- క్షమాపణ చెప్పాల్సింది కాంగ్రెస్
- గతంలో దేవాదుల పైపులు, పగిలాయి.. టెన్నెల్స్ కూలాయి



హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో నీటిపారుదల రంగంపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. ఈ క్రమంలో ఇరిగేషన్ శాఖపై అధికార కాంగ్రెస్ నేతలు వర్సెస్ మాజీ మంత్రి హరీష్‌రావు అన్నట్టుగా వాడీవేడి చర్చ నడుస్తోంది. మంత్రులు, హరీష్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. సభలో మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ..'ఇంజనీరింగ్ అధికారులు చెప్పడం వల్లే రీడిజైన్ చేశాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక భూగర్భ జలాలు పెరిగాయి. ప్రాణహితకు జాతీయహోదా ఇవ్వాలని కేంద్రానికి కేసీఆర్ లేఖ రాశారు. బీఆర్ఎస్ హయాంలోనే వలసలు తగ్గాయి. ఎస్ఆర్ఎస్పీ-2కు నీళ్లిచ్చిన ఘనత మాది. కేసీఆర్ వచ్చాకే రెండు -మిగతా3లో



## పీచు మిఠాయిల ప్రభుత్వం నిషేదం

- క్యాన్సర్ కారక రసాయనాలున్నందునే నిషేదం
- తమిళనాడు ఆరోగ్య శాఖ మంత్రి సుబ్రమణియన్ వెల్లడి
- ఆహారంలో రంగు కోసం దీన్ని వాడరు
- దీనివల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముంది

-2లో

## బీఆర్ఎస్ కారణంగా డేంజర్ జోన్‌లో ప్రాజెక్ట్‌లు



- ఉమ్మడి రాష్ట్రం కంటే తెలంగాణ వచ్చాకే కృష్ణా జలాల్లో ఎక్కువ దోపిడీ జరిగింది
- హరీష్‌రావు అన్నీ అబద్ధాలే చెబుతున్నారు
- గోబెల్స్ హరీష్‌రావు అని పేరు పెట్టుకోండి
- పదేపదే అబద్ధాలు చెప్పడం మానుకోండి
- ఇరిగేషన్ శాఖపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో ఇరిగేషన్ శాఖపై వాడీవేడి చర్చ నడుస్తోంది. ఇరిగేషన్ శాఖపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ సర్కార్ పాలన, నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, మంత్రి ఉత్తమ్ కుమార్ సభలో నీటి పారుదల శాఖపై శ్వేత పత్రం విడుదల చేశారు. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కాళేశ్వరం -మిగతా3లో

## తరతరాలకు సరిపడ సంపదలో అత్యుత్తమ దేశం ఇదే!

# భారత్ ఎన్నో స్థానంలో ఉందంటే


ంఇంతవరకు ఆర్థికంగా, ఆకలి, కాలుష్యం, అక్షరాస్యతల పరంగా ఉత్తమ దేశాల జాబితను ప్రకటించడం చూశాం. అలాగే ఆ జాబితాలో తక్కువ స్థాయిలో ఉన్న దేశాలు మెరుగుపరుచుకోవాల్సిన అంశాల గురించి తెలుసుకున్నాం. ఇప్పుడూ తాజాగా తరతరాలకు సరిపడ సంపదను కూడబెట్టే అత్యుతమ దేశాల జాబిత వెల్లడైంది. అందులో ఏ దేశం బెస్ట్ స్థానంలో ఉందంటే.. నిజానికి సంపాదన సంభావ్యత, కెరీర్‌లో పురోగతి, ఉపాధి అవకాశాలు, ప్రీమియం విద్య, ఆర్థిక చలనశీలత, జీవనోపాధి వంటి ఆరు విభిన్న పారామితుల ఆధారంగా ఆయ దేశాల తరతరాలకు సరిపడ సంపదను అంచనా వేస్తారు. ఈ జాబితను ఇచ్చేది పౌర సలహా సంస్థ హెన్లీ అండ్ పార్ట్‌నర్స్. ఈ కొత్త సూచీ ప్రకారం మొత్తం పారామితుల్లో సుమారు 85% స్కోర్‌తో స్విట్జర్లాండ్ అత్యుత్తమ స్థానాన్ని దక్కించుకుంది. ఆ పారామితులకు సంబంధించి.. సంపాదన సంభావ్యతలో (100), కెరీర్ పురోగతిలో (93), ఉపాధి అవకాశాల్లో (94) పాయింట్లతో స్విట్జర్లాండ్ అగ్రస్థానాన్ని దక్కించుకుంది.



అంతేగాదు అధిక జీవన శైలి, ఆర్థిక చలనశీలపై కూడా స్విట్జర్లాండ్ 75 పాయింట్లు సాధించగా, ప్రీమియం విద్యలో 73 పాయింట్లు స్కోర్ చేసింది. ఇలా ఆయా మొత్తం విభాగాల్లో 82 శాతం స్కోర్ చేసి అమెరికా స్విట్జర్లాండ్ తర్వాతి స్థానానికి పరిమితమయ్యింది. అయితే ఉపాధి అవకాశాల పరంగా యూఎస్ స్విట్జర్లాండ్‌తో సమానంగా 94 పాయింట్లు సంపాదించుకుంది. కానీ సంపాదన సంభావ్యత(93), కెరీర్ పురోగత(86), అధిక జీవనోపాధి(68)లలో క్షీణించింది. ఇక ఉపాధి అవకాశాలు, ప్రీమీయం విద్య పరంగా 74 పాయింట్లు స్కోర్ చేసింది. ఇక తరతరాలకు సరిపడే సంపదలో.. భారతదేశం మొత్తం పారామితుల్లో సుమారు 32% పాయింట్లతో చివరి స్థానంలో ఉంది. ఇది గ్రీస్‌తో పోలిస్తే తక్కువ. అలాగే జాబితాలో మొదటి 15 స్థానాల్లో చివరి స్థానానికి పరిమితమయ్యింది భారత్. ఆర్థిక చలనశీలతలో 8 పాయింట్లతో అత్యల్ప స్కోర్ చేయగా, ఇతర పారామితుల్లో 43 పాయింట్లతో అత్యధిక పురోగతిని కలిగి ఉంది. సింగపూర్ 79%తో మూడో స్థానంలో ఉండగా, అత్యధిక ఉపాధి అవకాశాల పరంగా మిగత 15 దేశాల కంటే ఎక్కువ పాయింట్లు స్కోర్ చేసింది. ఆస్ట్రేలియా 75% నాల్గో స్థానంలో ఉండగా, కెనడా 74%తో ఐదో స్థానంలో ఉంది. అలాగే గ్రీస్ 49%తో 15 దేశాల జాబితాలో చివరి స్థానంలో ఉంది.

# ఒక రోజు అద్దెతో ఐదేళ్లు తిష్ట.. న్యూయార్క్ హెూటల్‌లో వింతవైనం!

సాధారణంగా ఎవరైనా ఏదైనా హెూటల్‌లో బస చేయానుకుంటే ఒక రోజో, రెండు రోజులో ఉంటారు. అయితే అమెరికాకు చెందిన ఒక వ్యక్తి ఏకంగా హెూటల్‌లో ఐదు సంవత్సరాలు గడిపాడు.. అది కూడా అద్దె లేకుండా.. నమ్మశక్యం కాని ఈ నిజం వెనుకనున్న కథనాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. సంస్థ అసోసియేటెడ్ ప్రెస్ తెలిపిన వివరాల ప్రకారం మిక్కీ బారెటో(48) న్యూయార్క్‌లోని మాన్‌హాటన్‌లో ఉన్న ఒక హెూటల్‌కు తానే యజమానినని చెప్పుకుంటూ ఐదేళ్లుగా అద్దె చెల్లించకుండా అందులోనే ఉంటున్నాడు. ఈ వ్యవహారంలో తప్పుడు ఆస్తుల రికార్డులు సృష్టించినందుకు తాజాగా పోలీసులు అతనిని అరెస్టు చేశారు. 1930లో నిర్మితమైన ఈ వెయ్యి గదుల ఆర్ట్ డెకో న్యూయార్కర్ హెూటల్‌లో ఐదేళ్ల క్రితం మిక్కీ బారెట్‌తో పాటు అతని ప్రియురాలు 200 డాలర్లకు (రూ. 16,500) ఒక గదిని బుక్ చేసుకున్నారు. మిక్కీ లాస్ ఏంజిల్స్ నుండి న్యూయార్క్‌కు వచ్చినప్పుడు తన ప్రియురాలిలో కలిసి ఈ




గదిలో దిగాడు. తరువాత హెూటల్ గదుల బుకింగ్ చట్టానికి సంబంధించిన అక్రమాల గురించి మిక్కీ తన ప్రియురాలికి చెప్పాడు. ఎవరైనా 1969 కి ముందు నిర్మించిన భవనంలో ఒకే గదిలో నివసిస్తున్నట్లయితే, వారు ఆరు నెలల లీజు కింద గదిని తీసుకోవచ్చు. హెూటల్‌లో ఒక రాత్రి బస చేసేందుకు డబ్బులు చెల్లించిన తరువాత గదిని లీజుకు అడిగాడు. అయితే దీనికి హెూటల్ యాజమాన్యం నిరాకరించింది. మిక్కీ ఈ విషయమై కోర్టును ఆశ్రయించాడు. ప్రాథమిక విచారణలో న్యాయమూర్తి ఇందుకు అనుమతించకపోవడంతో, మిక్కీ సుప్రీంకోర్టుకు ఆశ్రయించాడు. ఈ కేసులో విజయం సాధించిన మిక్కీకి బస చేసేందుకు హెూటల్ గదిని ఇవ్వాలని, తాళం చెవిని కూడా అందించాలని కోర్టు ఆదేశించింది. దీంతో 2019 నుంచి 2023, జూలై వరకు అద్దె చెల్లించకుండా అదే హెూటల్‌లో నివసిస్తున్నాడు. అయితే 2019లో ఒక నకిలీ అగ్రిమెంట్ లెటర్‌ను సృష్టించి, తానే హెూటల్ యజమానినని ప్రకటించుకున్నాడు. తరువాత హెూటల్ గదుల అద్దెను వసూలు చేయడం మొదలుపెట్టాడు. అనంతరం హెూటల్ పేరిట బ్యాంక్ ఖాతా తెరిచి, నగదు తనకు బదిలీ అయ్యేందుకు ప్రయత్నించాడు. తాజాగా అతనిపై చీటింగ్ కేసు నమోదయ్యింది. అయితే తాను హెూటల్ నుంచి ఒక్క రూపాయి కూడా సంపాదించలేదని మిక్కీ ఒక ప్రకటనలో తెలిపాడు.

# తెలంగాణలో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

**న్యూఢిల్లీ:** బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపినడ్డా తెలంగాణ విషయాన్ని ప్రస్తావించారు. ఢిల్లీలోని ప్రగతిమైదాన్ భారత్ మండపంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాల్లో నడ్డా ప్రారంభోపన్యాసం చేశారు. తెలంగాణలో గతంలో 7 శాతం ఉన్న బీజేపీ ఓటు బ్యాంకు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో 14 శాతానికి పెరిగిందని చెప్పారు. ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేలు గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఐదేళ్లలో బలం పెంచుకుని తెలంగాణలో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్రంలో మూడోసారిఅధికారంలోకి రానున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గత పదేళ్లలో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతినిధులకు నడ్డా వివరించారు. సమావేశాలకు ప్రధాని మోదీ, అమిత్ షా, కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని... తనకు ఆ నమ్మకం ఉందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో బీజేపీ జాతీయ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ ఎదిగిందన్నారు. అనేక ఎన్నికల్లో మనం వరుసగా గెలుస్తూ వస్తున్నామని తెలిపారు. గుజరాత్‌లో వరుసగా ఇరవై ఏళ్లకు పైగా అధికారంలో ఉన్నామని, త్రిపురలోనూ మన ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అసోంలో, మణిపూర్ రాష్ట్రాలలో రెండుసార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఇటీవలే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ



నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం ఉందన్నారు. సంకల్పించిన అన్ని పనులను మోదీ పూర్తి చేశారని తెలిపారు. ఒక్కోసారి ఓటమిలోనూ విజయం ఉంటుందని... ఇందుకు పశ్చిమ బెంగాల్, తెలంగాణ ఉదాహరణ అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 77 సీట్లు గెలుచుకున్నామన్నారు. తెలంగాణలో ఓటింగ్ శాతం 7.1 నుంచి 14 శాతానికి చేరుకుందని తెలిపారు. తెలంగాణలో మనకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య పథకం ఆయుష్మాన్ భారత్ అని తెలిపారు. జల్ మిషన్‌లో భాగంగా 11 కోట్ల మందికి సురక్షిత మంచినీటిని అందిస్తున్నట్లు తెలిపారు. మన దేశ రాజకీయ స్థితిగతులను ప్రధాని మోదీ మార్చివేశారన్నారు. మోదీ నాయకత్వంలో బీజేపీ గరీబ్, యువ, రైతు, మహిళా శక్తిని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగుతోందన్నారు. దేశాన్ని ముందంజలో ఉంచడంలో వీరి పాత్ర ఉంటుందన్నారు. దేశంలో ముప్పై ఏళ్ల తర్వాత బీజేపీ మాత్రమే సంపూర్ణ మెజార్టీతో 2014లో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. తొలుత భారతీయ జన సంఘ్, ఆ తర్వాత నుంచి ఇప్పటి వరకు బీజేపీ గడిచిన ఏడు దశాబ్దాలలో ఎన్నో ఉత్థానపతనాలను చూసిందన్నారు. ఎమర్జెన్సీని కూడా చూశామని... కానీ గత దశాబ్ద కాలంలో మోదీ నాయకత్వంలో ఎన్నో విజయాలను సాధించడం మరింత సంతోషకరమన్నారు.

## పీచు మిఠాయిల ప్రభుత్వం నిషేధం



**చెన్నై:** చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతగానో ఇష్టపడే కాటన్ క్యాండీ(పీచు మిఠాయిల)పై తమిళనాడు ప్రభుత్వం నిషేదం విధించింది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సుబ్రమణియన్ వెల్లడించారు. వీటిల్లో క్యాన్సర్ కారక రసాయనాలున్నందునే నిషేదం విధించినట్లు తెలిపారు. రాజధాని నగరం చెన్నై వ్యాప్తంగా ఇటీవల ఫుడ్‌సేఫ్టీ అధికారులు పీచు మిఠాయిల నమూనాలను సేకరించారు. వీటిని పరిశీలించగా కాటన్ క్యాండీల్లో రోడమైన్-బి అనే రసాయనం ఉన్నట్లు గుర్తించారు. కృత్రిమ రంగుల కోసం దీన్ని పీచు మిఠాయిల్లో వినియోగించినట్లు తేలింది. రోడమైన్-బిని ఇండస్ట్రియల్ డైగా పిలుస్తారు. దుస్తుల కలరింగ్, పేపర్ ప్రింటింగ్‌లో ఎక్కువగా వినియోగిస్తారు. ఆహారంలో రంగు కోసం దీన్ని వాడరు. దీనివల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని అధికారులు తెలిపారు. ఇది ఎక్కువ మొత్తంలో శరీరంలోకి వెళ్తే కిడ్నీ, లివర్ పనితీరుపై ప్రభావం చూపిస్తుందని, క్యాన్సర్‌కు కూడా దారితీసే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 రాకెట్ ప్రయోగం విజయవంతం


**సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా):** జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ వాహకనౌక 2,275 కిలోల బరువు గల వాతావరణ ఉపగ్రహం ఇన్‌శాట్-3డీఎస్‌ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశ పెట్టింది. తిరుపతి జిల్లా సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి ఇవాళ సాయంత్రం 5.35 గంటలకు దీనిని ప్రయోగించారు. పదేళ్ల పాటు ఈ ఉపగ్రహం సేవలందించనుంది. ఈ సాయంత్రం 6.35 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్14 రాకెట్ ఈ ఉపగ్రహాన్ని రోదసిలోకి మోసుకెళ్లింది. తొలి రెండు దశలు విజయవంతం అయ్యాక, క్రయోజనిక్ దశ కూడా సాఫీగా సాగింది. ఈ క్రమంలో పలు విన్యాసాల ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు ఇన్ శాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి చేర్చారు. ప్రయోగంలో అన్ని దశలు సజావుగా పూర్తి కావడంతో ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ ఓ ప్రకటన చేశారు. ప్రయోగం విజయవంతమైందని తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. పే లోడ్ లు తయారుచేసిన శాస్త్రవేత్తలకు ప్రత్యేక అభినందనలు అంటూ వెల్లడించారు. ఉపగ్రహం తయారీకి ఎంతో కష్టపడ్డామని సోమనాథ్ తెలిపారు.



భూ, సముద్ర ఉపరితల వాతావరణంపై పరిశీలన కోసం ఈ ఉపగ్రహం సేవలను వినియోగించుకోనున్నారు. ఇన్ శాట్-3డీఎస్ విపత్తులపై ముందే హెచ్చరికలు చేస్తుంది. ఈ ఉపగ్రహం బరువు 2,275 కిలోలు. గతంలో ప్రయోగించిన ఇన్‌శాట్-3డీ, ఇన్‌శాట్-3డీఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగానే ఇన్‌శాట్-3డీఎస్‌ని పంపుతున్నట్లు ఇస్రో వెల్లడించింది. సుమారు 2,275 కిలోల బరువైన ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పేలోడ్లున్నాయి. ఈ పేలోడ్లు వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరికల కోసం మెరుగైన వాతావరణ పరిశీలన, భూమి, సముద్ర ఉపరితలాల పర్యవేక్షణ విధులను చేపడతాయి. ప్రయోగం మొదలైన 20 నిమిషాల తర్వాత జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్(జీటీవో)లో శాటిలైట్‌ను ప్రవేశపెడతారు. అనంతరం దశలవారీగా రెండు రోజులపాటు కక్ష్యను మారుస్తూ జియో స్టేషనరీ ఆర్బిట్‌లోకి మారుస్తారు.

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..

**చెన్నై:** తమిళనాడు విరుదునగర్ జిల్లా శివకాశిలోని ఓ బాణసంచా పరిశ్రమలో శనివారం భారీ పేలుళ్లు సంభవించాయి. ఈ పేలుడు కారణంగా పరిశ్రమలో పనిచేస్తున్న 10 మంది కార్మికులు మృతి చెందారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి. పరిశ్రమలో మొత్తం 200 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. గాయపడ్డవారిని శివకాశీలోని ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పేలుడు ధాటికి బాణసంచా పరిశ్రమ పక్కనే ఉన్న రెండు భవనాలు నేలమట్టమయ్యాయి. పేలుడు సమయంలో పరిశ్రమలో చిక్కుకున్నవారిని బయటికి తీసుకురావడానికి, మంటలార్పడానికి అగ్నిమాపక సిబ్బంది చర్యలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా మితిమీరిన రసాయన ముడి పదార్థాలను నిల్వ చేయడం వల్లే పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంపై పూర్తి నివేదిక సమర్పించాలని కలెక్టర్ జయశీలన్ ఆదేశించారు.



## మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు బిగ్‌షాక్!

భోపాల్: మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగలనుంది. ఆ రాష్ట్ర మాజీ సీఎం కమల్‌నాథ్ పార్టీని వీడనున్నట్టు సమాచారం. ఆయన కుమారుడు ఎంపీ నకుల్‌నాథ్‌తో కలిసి బీజేపీలో చేరే అవకాశాలు ఉన్నాయి. కొద్ది రోజులుగా ఈ కథనాలు వెలువడుతున్నప్పటికీ తాజాగా.. నకుల్ నాథ్ తన ట్వీటర్ బయో నుంచి కాంగ్రెస్ పేరును తొలగించారు. దీంతో తండ్రీ, కుమారులిద్దరూ బీజేపీలోకి వెళ్లడం దాదాపు ఖాయమైందనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కమల్‌నాథ్, నకుల్‌నాథ్‌లు శనివారం ఢిల్లీకి వెళ్లనున్నట్టు సమాచారం పార్లమెంటు ఎన్నికలకు ముందు ఇప్పటికే కాంగ్రెస్‌కు చెందిన పలువురు సీనియర్ నేతలు పార్టీని వీడటంతో దీంతో ఆ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఈ క్రమంలో మధ్య ప్రదేశ్‌లోనూ కాంగ్రెస్‌కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలేలా కనిపిస్తోంది



# బీఆర్ఎస్ కారణంగా డేంజర్ జోన్‌లో ప్రాజెక్ట్‌లు

-మొదటి పేజి తరువాయి

ప్రాజెక్ట్ విషయంలో విస్తరుపోయే విషయాలను కాగ్ చెప్పింది. కాగ్ సూచించిన అంశాలపై ఖచ్చితంగా విచారణ చేస్తాం. గతంలో జరిగిన వేల కోట్ల పనులను పక్కన పెట్టి రీ-డిజైన్ పేరుతో ప్రాజెక్ట్‌లను కొనసాగించారు. 81వేల కోట్ల ప్రాజెక్టుకు cwc అనుమతి ఇస్తే ఒక లక్ష 47వేల కోట్ల అంచనాలకు పెంచారు. 2014 వరకు నీటి పారుదల సామర్థ్యం 57.79 లక్షల ఎకరాలు.

**మొత్తం ఖర్చు 54,234కోట్లు.**

2014 వరకు ఒక్కో ఎకరానికి 93 వేల కోట్ల ఖర్చు.
2014-23 వరకు ఇరిగేషన్ ఖర్చు 1.81లక్షల కోట్లు.
కొత్త ఆయకట్టు 15.81లక్షల ఎకరాలు.
ఒక్కో ఎకరం ఖర్చు 14.45లక్షలు. పీక్ ఎనర్జీ డిమాండ్ ఉన్న రోజు 203 మిలియన్ యూనిట్లు విద్యుత్ అవసరం.
కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం పరిస్థితి చుస్తే ఖర్చు రెండు లక్షలకు పోయే ప్రమాదం ఉంది. మొత్తం తెలంగాణ రాష్ట్రానికి అవసరమయ్యే కరెంట్.. ఒక్క కాలేశ్వరం ప్రాజెక్టుకు ఒక్కరోజుకే అవసరమవుతుంది. ఏడాదికి పదివేల ఐదు వందల కోట్లు కరెంట్ బిల్లులు కాళేశ్వరానికి అవసరం అవుతుంది.
మల్లన్న సాగర్ విషయంలో గత ప్రభుత్వం గొప్పలు చెప్పింది. మల్లన్న సాగర్ కూడా ప్రమాదంలో ఉందని కాగ్ రిపోర్ట్ ఇచ్చింది. మల్లన్న సాగర్ కింద గ్రామాలు ప్రమాదంలో ఉన్నాయని %జూా+% స్పష్టం చేసింది.
అన్నారం బ్యారేజ్‌లో నిన్నటి నుంచి లీక్ మొదలైంది. %చీణూూ%కు సమాచారం ఇస్తే నీళ్లను వదిలిపెట్టాలని వాళ్ళు సూచించారు. మేడిగడ్డ తరహాలో అన్నారం కుంగిపోయే ప్రమాదం ఉందని %చీణూూ% రిపోర్ట్ ఇచ్చింది. ప్రాజెక్టు ఆపరేషన్ చేయలేదు.
1800 కోట్లకు మేడిగడ్డ టెండర్ పిలిచి నాలుగు వేలకోట్లు



చెల్లించారు. మేడిగడ్డ పనికి రాదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ పేర్కొంది. డిజైన్, క్వాలిటీ లోపం స్పష్టంగా ఉంది. అక్టోబర్‌లో డ్యామ్ డ్యామేజ్ అయిన సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నా కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మేడిగడ్డ మాత్రమే కాదు అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్‌ల నిర్మాణంలోనూ క్వాలిటీ లేదు. కాళేశ్వరం నిర్మాణంలో అలసత్వం వహించిన అధికారులను ఇప్పటికే కొందరిని తొలగించాం. ప్రాజెక్ట్‌ల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంది. శ్రీశైలం నుంచి అదనపు నీటిని ఏపీ వాడుకుంటున్నా బీఆర్ఎస్ పట్టించుకోలేదు. కృష్ణా జలాలను ఏపీ ప్రబుత్వం యథేచ్ఛగా మళ్లించుకుంది. కృష్ణా నీటి వాటాలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. కృష్ణా జలాల్లో తెలంగాణ వాట 68 శాతం ఉంటే గత ప్రభుత్వం 50 శాతం మాత్రమే అడిగింది. పోలింగ్ రోజు ఏపీ ప్రభుత్వం సాగర్ నుంచి అదనపు నీటిని తీసుకుంది. కృష్ణా నదిపై ఏపీ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లు కడుతుంటే బీఆర్ఎస్ మాత్రం ప్రేక్షక పాత్ర పోషించింది. కాంట్రాక్టర్లకు వేల కోట్లును కట్టబెట్టారు.
గత ప్రభుత్వం కేఆర్ఎంబీకి ప్రాజెక్ట్‌లు అప్పగిస్తూ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. అద్భుతమైన ప్రాజెక్ట్ అని చెప్పుకున్న కాళేశ్వరం మూడేళ్లలోనే కుంగిపోయింది. ఇలా కావడంతో బీఆర్ఎస్ ప్రభుత్వమే నీళ్లను నింపే ప్రక్రియను ఆపేసింది. కడెం ప్రాజెక్ట్‌ను పట్టించుకోకపోవడంతో గేటు కొట్టుకుపోయింది. దీంతో, ఈ ఏడాది యాసంగిలో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. మూసీ ప్రాజెక్ట్ గేటు కూడా కొట్టుకుపోయింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఒకే టెక్నాలజీతో కట్టారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఉమ్మడి రాష్ట్రంలోనే పూర్తి అయ్యింది. ఉమ్మడి ఏపీలో పలు ప్రాజెక్ట్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించింది. గత పదేళ్లలో ప్రాజెక్ట్‌లకు అనాలోచితంగా ఖర్చు చేశారు. ఆర్థిక క్రమశిక్షణతో ప్రాజెక్ట్‌లను నిర్మించాలి. ఐదేళ్లలోనే కాళేశ్వరం మూలకు పడింది. తెలంగాణ రైతుల ప్రయోజనాలకు ?మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. మూడు బ్యారేజ్‌లను %చీణూూ%కు అప్పగించి విచారణ చేయిస్తాం. మేడిగడ్డ, అన్నారం, సుందిల్లపై విచారణ %చీణూూ% రిపోర్ట్‌తో చర్యలు తీసుకుంటాం. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏడు లక్షల ఆయకట్టు ఏర్పాటు చేస్తాము.


**కాళేశ్వరంపై విజిలెన్స్ నివేదిక..**

ప్రాజెక్టు ప్రారంభమైన మొదటి సంవత్సరంలోనే మేడిగడ్డ బ్యారేజీకి పగుళ్లను గుర్తించారు. రిపేర్ చేయాలని 18-05-2020న ఇరిగేషన్ శాఖ ఎల్ అండ్ టీకి నోటీసులు జారీ చేసింది. 28-04-2023న మరోసారి సీసీ-బ్లాకులు కొట్టుకుపోయాయి. ఇరిగేషన్ శాఖ సూచనల మేరకు పనులు జరగలేదు. తనిఖీ నివేదికలు లేకుండా డీవియేషన్లకు ఆమోదం తెలిపారు. 2019 నుంచి బ్యారేజ్ నిర్వాహణ చేయలేదు. బ్యారేజ్ నిర్మాణం తర్వాత షీట్ ఫైల్స్, కాఫర్ డ్యామ్‌ను తొలగించలేదు. పనులు పూర్తి చేయకముందే ఏజెన్సీకి బ్యాంకు గ్యారెంటీలు విడుదల చేయాలని ఈఎన్సీ సిఫారసు చేసింది.

# దద్దరిల్లిన తెలంగాణ అసెంబ్లీ

-మొదటి పేజి తరువాయి

పంటలకు నీరిచ్చాం. కాంగ్రెస్ పాలనలో నీరు రాలేదు ఎందుకు.. కేసీఆర్ వచ్చాకే ఎలా నీళ్లు వచ్చాయి. బీఆర్ఎస్ హయాంలోనే వలసలు తగ్గాయి. అవినీతి ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా సిద్ధం. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు అన్యాయం జరిగిందని ?కవులు, కళాకారులు గొంతెత్తి పాడారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు వలసలు వస్తున్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రతీసారి అబద్ధాలే చెబుతున్నారు. గోబెల్స్ అవార్డు ఉత్తమ్‌కే ఇవ్వాలి. 30 ఏళ్ల తర్వాత నాగార్జునసాగర్ కింద పూర్తిస్థాయిలో ఆయకట్టు వచ్చింది. కల్వకుర్తి ప్రాజెక్ట్ కట్టడానికి 30 ఏళ్లు పట్టింది. కాగ్ రిపోర్టుపై కాంగ్రెస్‌ది సెల్ఫ్‌గోల్. కాగ్ నివేదికకు ప్రమాణికం లేదని గతంలో కాంగ్రెస్ చెప్పింది. కాగ్ రిపోర్ట్‌ను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు తప్పుపట్టాయి. కాగ్ నివేదిక తప్పులతడక అని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ అన్నారు. కాగ్ నివేదికల్లో ప్రమాణికం లేదని గతంలో కాంగ్రెస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రంలో నాలుగు అంశాలు అబద్ధాలే. గత ప్రభుత్వంపై బురదజల్లేందుకే ఈ నివేదిక తీసుకొచ్చారు. ఇందులో అబద్ధాలు ఉన్నాయని నేను రుజువు చేస్తాను. మిడ్‌మానేరు, ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఉమ్మడి రాష్ట్రంలోనే పూర్తయ్యాయని మంత్రి ఉత్తమ్ చెప్పారు. అయితే, 2014 నాటికి నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సమయానికి మిడ్‌మానేరు ప్రాజెక్టుకు సంబంధించి రూ.106 కోట్ల విలువైన పనులు మాత్రమే జరిగాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రూ.775 కోట్లు ఖర్చు చేసి మూడేళ్ల తర్వాత ప్రాజెక్టును పూర్తి చేశాం. ఖర్చులు వర్సెస్ ఆయకట్టు విషయంలో శ్వేతపత్రంలో రెండు చోట్ల వేర్వేరుగా ప్రస్తావించారు. 2014కు 57.79 లక్షల



ఎకరాలకు నీరిస్తే.. రూ. 54,234 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఇదే నివేదికలో మరో చోట 1956-2014 మధ్య కాలంలో ఉమ్మడి ఏపీలోని తెలంగాణలో రూ.54,234 కోట్లు ఖర్చు పెట్టి 41.76 లక్షల ఎకరాలను నీరిచ్చాం అని చెప్పారు. ఒకే అంశంపై భిన్నమైన సమాచారాన్ని నివేదికలో పొందుపర్చారు. ఖర్చులో ఎలాంటి మార్పు లేదు. నీరందించిన ఆయకట్టు విస్తీర్ణంలో మాత్రం తేడా ఉంది. రాయలసీమ ఎత్తిపోతలపై మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అప్పటి ప్రభుత్వం (బీఆర్ఎస్) కేంద్రానికి ఫిర్యాదు చేయలేదని అన్నారు. ఈ అంశానికి సంబంధించి గతంలోనే పూర్తి ఆధారాలతో సహా నేను పూర్తి వివరణ ఇచ్చాను. అయినా సరే మళ్లీ అబద్ధాలు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు జీవో వచ్చింది 5/5/2020లో ఈ జీవో రాకముందే కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాం. మే 5న జీవో వస్తే వారం రోజుల వ్యవధిలోనే మరోసారి కేంద్రానికి, కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశాం. ఆ లెటర్లు కావాలంటే సభలో ప్రవేశపెడతాం. మేం అసలు ఫిర్యాదే చేయలేదనే అబద్ధాలను పదేపదే చెబుతున్నారు. ఇది పద్ధతి కాదు అంటూ కామెంట్స్ చేశారు.

# తెలంగాణ ఇచ్చింది మేమే... తెచ్చింది మేమే

-మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. కమిటీ రిపోర్టును పరిగణనలోకి తీసుకోకుండా మేడిగడ్డ బ్యారేజీని నిర్మించారని ఆరోపించారు. కానీ ఆ తర్వాత తెలంగాణకు నీళ్లిచ్చిన అపరభగీరథుడు కేసీఆర్ అంటూ ఆకాశానికెత్తారని విమర్శించారు. కేసీఆర్ ఏదో నెమలికి నాట్యం నేర్పినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. దోచుకోవాలని... దాచుకోవాలనే దుర్మార్గపు ఆలోచనకు బీఆర్ఎస్ ఒడిగట్టిందన్నారు. వారికి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడితే వారిపై దాడి చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం వరప్రదాయిని అని చెబుతున్నారని... కానీ తెలంగాణకు ఈ ప్రాజెక్టు కళంకంగా మారిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ నిరుపయోగమని ఇంజినీర్లు చెప్పారన్నారు. వాస్తవాలను కూడా తప్పులు అంటూ తప్పించుకునే ప్రయత్నం సరికాదన్నారు. దోచుకోవాలి... దాచుకోవాలనే కాళేశ్వరం కట్టారని ఆరోపించారు.

**హరీశ్ రావును నిలదీస్తున్నా...**

మాజీ మంత్రి హరీశ్ రావును నేను నిలదీస్తున్నాను... ఈ దుర్మార్గాలకు బాధ్యులు మీరు కారా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మేడిగడ్డ పాపాలకు కారణం మీరు కాదా? అన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పులను ఒప్పుకోవాలని సూచించారు. ప్రాణహిత ప్రాజెక్టు చేవెళ్లకు మారడానికి కారణం ఎవరు? మరి తమ్ముడు హరీశ్ రావు తప్పు మాట్లాడుతుంటే చేవెళ్ల చెల్లెమ్మ సరిదిద్దవద్దా? అని సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి అన్నారు.
తెలంగాణ అసెంబీలో ఇరిగేషన్ శాఖపై వాడీవేడి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. కేసీఆర్, హరీష్ రావు కలిసి ప్రాజెక్ట్‌ల పేరుతో దోచుకున్నారని సీరియస్



కామెంట్స్ చేశారు. కాగా, సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. గోదావరి జలాల వినియోగంపై అధికారులు పూర్తి నివేదిక ఇచ్చారు. రిటైర్డ్ ఇంజినీర్లు ఇచ్చిన నివేదికలోని అంశాలను సభ ముందు ఉంచుతున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిందనే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం జరిగింది. కాళేశ్వరం నుంచి నీటి తరలింపు ఆర్థిక భారమని అప్పుడే నిపుణులు చెప్పారు. మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ నిర్మాణం సరికాదని నిపుణుల కమిటీయే చెప్పింది. 14 పేజీలతో రిటైర్డ్ ఇంజినీర్లు ఈ నివేదిక ఇచ్చారు. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీయే ప్రాణహిత-చేవెళ్ల సాధ్యమని నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ కట్టాలన్నదే కేసీఆర్ ఆలోచన. ృమేడిగడ్డ వద్దే ప్రాజెక్ట్‌లు కట్టాలని కేసీఆర్ ఆదేశించారు. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను తొక్కిపెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజానీకానికి కళంకంగా మారింది. దోచుకోవాలని దాచుకోవాలనే ఆలోచనతోనే మేడిగడ్డ కట్టారు కూలిన ప్రాజెక్ట్‌ను చూసి మీరు సిగ్గుపడాలి. ప్రతిపక్షం సలహాలు, సూచనలు ఇవ్వకుండా ఎదురుదాడి చేస్తుంది. తెలంగాణ ఇచ్చింది మేమే.. తెచ్చింది కూడా మేమే. తప్పులు ఒప్పుకోండి.. కప్పిపుచ్చుకోండి. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆటంకాలు తొలగించడానికి బోర్డు, కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేశారు. హరీష్‌రావు, వాళ్ల మామ కేసీఆర్ కలిసి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారు. వాళ్లు నియమించుకున్న ఇంజినీర్ల కమిటీతో నివేదిక ఇప్పించుకున్నారు. తుమ్మిడిహట్టి దగ్గరే ప్రాజెక్ట్ కట్టాలని నివేదిక ఇప్పించుకున్నారు. మేడిగడ్డ మేడిపండేనా సాక్షిలో కథనం కూడా వచ్చింది. ప్రజలు నమ్మి పదేళ్లు అధికారం ఇస్తే తెలంగాణను నిండా ముంచారు. కాళేశ్వరంతో చేవేల్లకు అన్యాయం చేశారని ఆనాడు సబితా ఇంద్రారెడ్డి ధర్నా చేశారు. నేడు ఇదే సభలో హరీష్ అబద్దాలు చెబుతుంటే ఏం మాట్లాడకుండా సెలైంట్‌గా చూస్తున్నారు. ప్రాజెక్ట్‌లకు సాగు నీటి మంత్రిగా కొనసాగి.. ఆ తరువాత హరీష్‌ను ఎందుకు బర్తరఫ్ చేశారు. విచారణకు వెళ్లి ఇప్పటికైనా తప్పును ఒప్పుకోండి అంటూ విమర్శలు చేశారు.

**బీఆర్ఎస్ తప్పులను అంగీకరించి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి ఉంటే బాగుండేది**

నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పులను అంగీకరించి తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పి ఉంటే బాగుండేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ తాము చేసిన తప్పులను అంగీకరించి తమ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే కొంతమేర అయినా తెలంగాణ సమాజం అభినందించేదని చెప్పారు. నీటి పారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. దీనిపై జరిగిన స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

## కాంగ్రెస్‌లో చేరిక.. బీజేపీ నేతల ఈటల క్లారిటీ



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్‌లో చేరనున్నారన్న వార్తలపై బీజేపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ నేతలు పట్నం మహేందర్ రెడ్డి, మైనంపల్లి హన్మంతరావుతో తాను ప్రత్యేకంగా భేటీ కాలేదని తెలిపారు. మన్సూరాబాద్ కార్పొరేటర్ నర్సింహారెడ్డి గృహ ప్రవేశ కార్యక్రమంలో వారిద్దరితో కలిసి భోజనం చేస్తున్న ఫోటోలను కొందరు ప్రచారం చేస్తున్నారని వివరణ ఇచ్చారు. మైనంపల్లి, పట్నంను రాజకీయాల కోసం కలవలేదన్నారు. ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో ఉన్నానని,పార్టీ మారుతున్నట్లు తనపై జరుగుతున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన వెంటనే..
## ఆ జెడ్పీ చైర్‌పర్సన్‌పై బీఆర్ఎస్ అవిశ్వాసం



**రంగారెడ్డి:** వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డిపై 12 మం?ది జెడ్పీటీసీ సభ్యులు అవిశ్వాసం నోటీసు ఇచ్చారు. శుక్రవారమే ఆమె కాంగ్రెస్‌లో చేరారు. ఆ మరుసటి రోజు శనివారం(ఫిబ్రవరి 17) ఆమెపై అవిశ్వాసం నోటీసు ఇవ్వడం వికారాబాద్ జిల్లా రాజకీయాల్లో కలకలం రేపింది. ఈ మేరకు అవిశ్వాసం నోటీసును 12 మంది బీఆర్ఎస్ సభ్యులు కలిసి జెడ్పీ సీఈవోకు అందించారు. సునీతామహేందర్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచే జెడ్పీటీసీగా గెలిచి జెడ్పీ చైర్‌పర్సన్ పదవి చేపట్టిన విషయం తెలిసిందే. ఈ అవిశ్వాసం గనుక నెగ్గితే సునీతామహేందర్‌రెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ పదవి కోల్పోవాల్సి ఉంటుంది. సునీతామహేందర్‌రెడ్డితో పాటు ఆమె భర్త మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి కూడా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే.

## ప్రధాన ప్రతిపక్షనేత కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ ఓ ఆసక్తికరమైన ఘటన చోటు చేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇరిగేషన్ శ్వేత పత్రంపై అధికార-ప్రతిపక్షం నడుమ వాడీవేడిగా వాదనలు జరుగుతున్న టైంలో.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన సీటులోంచి లేచారు. మాజీ సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ తరపున పుట్టిన రోజు శుభాకాంక్షలు. ఆయన పూర్తి ఆయురారోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాం. అలాగే.. ప్రధాన ప్రతిపక్షనేతగా ఆయన ప్రభుత్వానికి సహకరిస్తూ తెలంగాణ పున్నర్మిణంలో.. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని కోరుకుంటున్నాం అని అన్నారాయన. కేసీఆర్ పూర్తిగా ఆరోగ్యంతో ఉండాలని.. ఆయన మరింత కాలం తెలంగాణ ప్రజలకు సేవలు అందించాలని తమ పార్టీ, ప్రభుత్వం కోరుకుంటున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.

## కాళేశ్వరంపై సిట్టింగ్ జడ్జితో విచారణ కావాలని హైకోర్టును కోరాం.. కానీ!: మంత్రి శ్రీధర్ బాబు

**సిట్టింగ్ జడ్జితో విచారణ అడిగితే... జడ్జిలు తక్కువగా ఉన్నారని హైకోర్టు నుంచి సమాధానం వచ్చిందన్న మంత్రి**


**కాంగ్రెస్ మేనిఫెస్టోలో జ్యూడిషియల్ విచారణ అని మాత్రమే చెప్పామని వెల్లడి**

**సీబీఐ, ఈడీ, విజిలెన్స్ విచారణకు తమకు అభ్యంతరం లేదన్న శ్రీధర్ బాబు**

**కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపితే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటవుతాయేమోననే అనుమానం వ్యక్తం చేసిన మంత్రి**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ కుంగుబాటుపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తాము హైకోర్టును కోరామని మంత్రి శ్రీధర్ బాబు శాసనసభలో శనివారం తెలిపారు. నీటి పారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఈ అంశంపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడారు. సిట్టింగ్ జడ్జితో విచారణకు అడిగినప్పటికీ... జడ్జిలు తక్కువగా ఉన్నారని హైకోర్టు నుంచి సమాధానం వచ్చిందని తెలిపారు. హైకోర్టుకు మరోసారి లేఖ రాస్తామన్నారు. తమ మేనిఫెస్టోలో ఎక్కడా కూడా సీబీఐ విచారణ అని చెప్పలేదని... జ్యూడిషియల్ విచారణ అని మాత్రమే చెప్పామని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు కూడా తాము సిద్ధమేనని స్పష్టం చేశారు. సీబీఐ ఒకటే కాదు... ఈడీ, విజిలెన్స్ కూడా ఉన్నాయన్నారు. కానీ కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయిస్తే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అవుతాయనే అనుమానం ఉందని వ్యాఖ్యానించారు. గతంలోనూ సిట్టింగ్ జడ్జితో విచారణలు జరిగాయన్నారు. సీబీఐతో విచారణ చేయించినా తమకు అభ్యంతరం లేదన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్‌ది ముమ్మాటికీ తప్పే: బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్



కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసింది ముమ్మాటికీ తప్పేనని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. నీటి పారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఈ అంశంపై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, లక్ష కోట్లు ఖర్చు చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూపాయికి కూడా అక్కరకు రాని ప్రాజెక్టును నిర్మించిందని ఆరోపించారు. గత ప్రభుత్వం తప్పులు చేసినందువల్లే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆదిలాబాద్‌కు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.

# అయోధ్య యాత్రను ప్రారంభించిన పులిమామిడి రాజు

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట నుండి అయోధ్య శ్రీ రామజన్మభూమి రాంలల్లా దర్శనార్థం కొరకు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నాడు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుండి ట్రైన్ ద్వారా అయోధ్యకు శ్రీరామ భక్తులను తీసుకెళ్లి వారికి శ్రీరామ దర్శనమ్ చేపించి మళ్ళీ తిరిగి సికింద్రాబాద్ వరకు తీసుకొచ్చే బాధ్యతను భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తుంది. అయోధ్యకు వెళ్లే భక్తులకు ట్రైన్ టికెట్, ఉండడానికి వసతి సదుపాయం, టిఫిన్స్, భోజనం అన్ని కూడా కేవలం 1800 రూపాయలకు మాత్రమే కల్పిస్తుందని పులిమామిడి రాజు తెలియజేశారు. ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పిస్తున్న మన దేశ ప్రధాని నరేంద్రునికి సంగారెడ్డి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అయోధ్యకు వెళ్లే భక్తులను ఊరేగింపుతో స్థానిక పాత పెరుమాండ్ల మందిరం నుండి దుర్గమ్మ మందిరం వరకు అంగరంగా వైభవంగా సాగానంపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, పట్టణ అధ్యక్షులు కె శ్రీనివాస్, బీజేపీ నాయకులు శ్రీశైలం యాదవ్, కృష్ణ గౌడ్, శ్రీకాంత్ రాజ్, గొర్రిల్లా శివ లింగం, అశోక్ స్వామి మరియు భక్తులు సిదార్థ్, సాకేత్ కుమార్, అక్షయ్, ఆకాశ్, మనోహర్ రెడ్డి, రామకృష్ణ, అంబేద్కర్, రిత్విక్, దీరజ్, సిద్దేశ్వర్, రామ్ రెడ్డి వంటి వారు అయోధ్యకు వెళ్ళేవారిలో ఉన్నారు.



# మల్కాజ్ గిరి బరిలో నిలిచేది ఎవరో

**హైదరాబాద్ :** మల్కాజ్ గిరి ఎంపీ సీటు కోసం బీజేపీలోని కీలక నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎలాగైనా ఈసారి ఇక్కడ్నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. ఫలితంగా వచ్చే ఎన్నికల్లో ఈ సీటు ఎవరికి దక్కబోతుందనేది ఆసక్తికరంగా మారింది. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్ గిరిలో భారతీయ జనతా పార్టీ నుంచి ఆశావాహులు తాకిడి అధికంగా ఉంది. పార్టీ అధిష్టానం అభ్యర్థుల జాబితా తయారీలో తల మునకలై గెలుపు గుర్రాల ఎంపికపై కసరత్తు చేస్తున్న నేపథ్యంలోనే.....ఈ స్థానం పై కన్నేసిన కొందరు ఆశావహులు తమకే టికెట్ ఖరారు అయినట్లుగా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార ఆర్భటంలో భాగంగా..... ఫ్లెక్సీలు ఏర్పాటు చేపడుతున్నారు.మరికొందరైతే మరో అడుగు ముందుకేసి వాల్ పోస్టర్లు అతికించడంతో పాటు ఎన్నికల ప్రచార రథాలను పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో తిప్పుతున్నారు. పార్టీ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేయకముందే పలువురు నేతలు ఎన్నికల ప్రచారాన్ని మురిపించేలా కార్యక్రమాలను చేపట్టడంపై ద్వితీయ శ్రేణి నాయకులు,కేడర్ ను అయోమయం లో ముంచేస్తుంది. ఇటీవల ఢిల్లీలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నివాసంలో లోక్ సభ అభ్యర్థుల విషయంపై రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు డీకే అరుణ, మురళీధర్ రావు ,బండి సంజయ్,ఈటల రాజేందర్ ,గరికపాటి మోహన్రావు, జితేందర్ రెడ్డి సంస్థ గత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర రావు సమావేశం అయ్యారు. ఇందులో రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల కోసం దరఖాస్తులను పరిశీలించగా. ఇందులో మల్కాజిగిరి స్థానానికి ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు నేతలు గ్రహించారు. ఈ సీటు కోసం మాజీ మంత్రి ఈటల రాజేందర్ గట్టిగా పోటీ పడుతున్నారు.తనకున్న రాజకీయ అనుభవం,ప్రజాదరణ దృష్టిలో పెట్టుకొని మల్కాజ్గిరి టికెట్ తనకే ఇవ్వాలని అగ్రనేతలను కోరుతున్నట్లు తెలుస్తోంది.ఆయనతో పాటు ఇదే సీటును బీజేపీ జాతీయ కార్యదర్శి మురళీధర్ రావు ఆశిస్తున్నారు. దశాబ్దాలుగా తనకున్న జాతీయస్థాయి అనుభవం, పార్టీతో తనకు ఉన్న అంకితభావం వంటి అంశాలు పరిగణలోకి తీసుకొని పోటీకి అవకాశం ఇవ్వాలని ఆయన అడుగుతున్నట్లు తెలుస్తుంది. వీరే కాకుండా మాజీ ఎంపీ చాలా సురేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ,బిజెపి రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్,



మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి,కొంపల్లి మోహన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత కొమరయ్య,బీజేపీ అధికారి ప్రతినిధి తుళ్ళ వీరేంద్ర గౌడ్ కూడా ఈ సీటును ఆశిస్తున్నారు.దీంతో ఈ స్థానం లో ఎవరిని బరిలోకి దింపాలనేది బీజేపీ అధిష్టానానికి అప్పగించినట్లు పార్టీ వర్గాల్లో జరుగుతుంది.మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజ కవర్గం పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మేడ్చల్, మల్కాజ్గిరి, కూకట్పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, ఎల్బీనగర్ ,కంటోన్మెంట్ ఉండగా ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో అంతటా బిఆర్ఎస్ విజయం సాధించగా......బీజేపీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. గ్రేటర్ లో బీజేపీ పార్టీకి గతంలో పోల్చితే ఓటు శాతం పెరగడంతో తప్పకుండా మల్కాజిగిరి స్థానం కాషాయ మయం అవుతుందనే నమ్మకం నేతల్లో బలంగా ఉంది.అందుకే ఈ సీటు పై ఆశావహుల సంఖ్య అధికంగా ఉంది.ఈ నేపథ్యంలోనే ఆశావహులు పార్టీ అధిష్టానంతో పాటు ప్రజల అభిమానాన్ని చూరగొనేందుకు నేతలు ప్రచార ప్రయత్నాలు మొదలు పెట్టారు.పార్టీ జాతీయ నాయకుడు మురళి మురళీధర్ రావు అయితే ఏకంగా ఎన్నికల ప్రచార రథాన్ని మల్కాజిగిరి పరిధిలో దింపుతున్నారు. పార్టీ అధిష్టానం ఇంకా అభ్యర్థుల జాబితాను ప్రకటించినప్పటికీ ఆశావహులు మాత్రం ఎవరికీ వారే టికెట్ తమకే నని ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే మల్కాజ్గిరి పార్లమెంట్ సీట్ పై స్థానిక పార్టీ నాయకులు మాత్రం లోకల్ నినాదాన్ని ముందుకు తీసుకొస్తున్నారు. మల్కాజిగిరి లోక్సభ స్థానంపై కరీంనగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, మధ్యప్రదేశ్ పార్టీ ఇంచార్జ్ మురళీధర్ రావు, మాజీ ఎంపీ సురేష్ రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత కొమరయ్య లు ప్రచారాలు నిర్వహిస్తుండడంతో స్థానిక నేతలు,కేడర్ అయోమయానికి గురవుతున్నారు.బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్ రావు కొన్నాళ్లుగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పర్యటిస్తూ. కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం, మరికొందరు నాయకులు ఫ్లెక్సీ , వాల్ రైటింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టడం స్థానిక నేతలను ఆందోళనకు గురి చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఈ కీలక పార్లమెంట్ స్థానంలో ఇంత మంది ఆశావహులలో టికెట్ ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి

# యువజన కాంగ్రెస్‌లో ఫుల్ జోష్

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రస్తుతం ఉన్న సంఖ్యా బలం ప్రకారం రెండు రాజ్యసభ స్థానాలు దక్కనున్నాయి. దీంతో గెలుపు ఖాయం అనుకున్న రాజ్యసభ టికెట్ కోసం పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలతో పాటు, ఏఐసీసీ నేతలు పోటీ పడ్డారు. సీనియర్ నేతలైన చిన్నారెడ్డి, వీ హనుమంతరావు పేర్లు రాజ్యసభ రేసులో ముందువరుసలో వినిపించాయి. వీరితో పాటు మరికొంత మంది నేతలు పార్టీ పెద్దలతో టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. ఏఐసీసీ నేతల్లో అజయ్ మాకెన్, సుప్రియ శ్రీనటే రాజ్యసభ టికెట్ ఆశించిన వారిలో ఉన్నారు.అయితే వీరిలో అజయ్ మాకెన్‌కు కర్ణాటక నుంచి రాజ్యసభ టికెట్ దక్కగా మిగతా వారికి నిరాశ మిగిలింది. పైగా తెలంగాణ రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో అధిష్టానం ట్విస్ట్ ఇచ్చింది. యువనేతగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్‌ను పెద్దల సభకు పంపి యువతకు కాంగ్రెస్ పెద్ద పీఠ వేస్తోందన్న సంకేతాలనిచ్చినట్లైంది. రేణుకా చౌదరికి రాజ్యసభ దక్కడంతో ఖమ్మం లోక్‌సభ బరిలో ఎవరు ఉంటారనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.ఖమ్మం లోక్ సభ స్థానంలో టికెట్ కోసం రేణుకా చౌదరి దరఖాస్తు చేసుకోలేనప్పటికీ ఈ స్థానం తనదే అని గతంలో ఆమె చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. అయితే సోనియా గాంధీ సైతం ఖమ్మం లోక్‌సభ బరిలో నిలుస్తారనే చర్చ తెరపైకి రావడంతో ఈ టికెట్‌పై పార్టీలో తీవ్ర ఉత్కంఠ ఏర్పడింది. రాజస్థాన్ నుంచి



సోనియాగాంధీ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేయగా, రేణుకా చౌదరి కూడా తెలంగాణ నుంచి పెద్దల సభకు నామినేట్ అయ్యారు. ఖమ్మం టికెట్ కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని, మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి, సీనియర్ నేత వీ హనుమంతరావు, ప్రముఖ వ్యాపారవేత్త వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ సహా పలువురు ఖమ్మం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో టికెట్ వరించేదెవరికో అనేది టీ కాంగ్రెస్‌లో ఆసక్తిగా మారింది. ఇక కీలకమైన నామినేటెడ్ పదవులు ఎమ్మెల్సీలు, రాజ్యసభ స్థానాల హడావిడి ముగియడంతో ఇక నేతల చూపు లోక్ సభ మీదకి మళ్లింది. ఎంపీ టికెట్ల కోసం ఇప్పటికే 300 పైగా అప్లయ్ చేసుకున్నారు. ఒకవైపు సునీల్ కనుగోలు టీం ఇప్పటికే గెలుపు గుర్రాల కోసం సర్వే చేస్తోందికీలకమైన ఎమ్మెల్సీ, రాజ్యసభ స్థానాలు యువకులకు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ యువ నేతల్లో జోష్ నిండింది. ఔజఎ రాష్ట్ర అధ్యక్షుడు, యువకుడు బల్మూర్ వెంకట్ ని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎంపిక చేసిన కొద్ది రోజులకే రాజ్యసభ స్థానాన్ని కూడా యువనేత, జాతీయ స్థాయిలో యూత్ కాంగ్రెస్ వింగ్ లో ఉన్న అనిల్ కుమార్ కి ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీలో యువకులకు ప్రాధాన్యత ఉంటుందన్న సంకేతాలు వెళ్లాయి. ఈ రెండు కీలక నిర్ణయాలు పార్టీలో పని చేస్తున్న విద్యార్థి విభాగం, యూత్ వింగ్ నాయకుల్లో ఉత్సాహం నింపింది. తాము కూడా కష్టపడి పార్టీ కోసం పనిచేస్తే పదవులు వస్తాయనే చర్చ ఆయా కమిటీల్లో మొదలైంది.మొత్తంగా సీనియర్లకు ఇచ్చే రాజ్యసభ సీటు కూడా యువ నేతలకు ఇవ్వడంతో చాలా మంది యువ నాయకుల్లో ఆశలు చిగురించాయి. వచ్చే లోక్ సభ ఎన్నికల కోసం చాలా మంది నేతలు ట్రై చేస్తున్నారట. చూడాలి మరీ ఇంకా అవకాశం దక్కే యువ నేతలెవరో..!

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వాస్తవ నేస్తం,వైరా:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు కోట్ల మంది కల సాకార చేసిన కార్యసాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 పుట్టినరోజు పురస్కరించుకొని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు అనంతరం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోతు మదన్లాల్ ఆధ్వర్యంలో వార్ రూమ్ నందు కేక్ కటింగ్ చేశారు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కట్ట కృష్ణార్జునరావ్ మరికంటి శివ డాక్టర్ కాప మురళీకృష్ణ కొత్త వెంకటేశ్వరరావు మున్సిపల్ కౌన్సిలర్లు వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత



**వాస్తవ నేస్తం,వైరా:** ఆర్థికంగా వెనుకబడిన వారికి లయన్స్ క్లబ్ వైరా ఆర్థిక సహకారాన్ని అందించడంలో భాగంగా వైరాకు చెందిన ఇంజనీరింగ్ చదువుకునే విద్యార్థి దివ్వెల భరద్వాజ్ కు 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళి కృష్ణ సహకారంతో అందజేస్తున్నామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొనారు.

## పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని మన్మద్ గ్రామానికి చెందిన భరిడీ కొత్తూరు లింగన్న (70) అనే వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్సై దిగాంబర్ తెలిపారు. ఏఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. గత 2 సంవత్సరాలు నుంచి కడుపునొప్పి తో బాధపడు తున్న, వైద్యులు వద్ద చికిత్సలు చేపట్టగా, నయం కాకపోవడంతో బాధలు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ట్లు వెల్లడించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం



**వాస్తవ నేస్తం,నిర్మల్:** తానూర్ మండలంలోని నందిగాం గ్రామానికి చెందిన ఐశ్వర్య అనే మహిళ శనివారం పురిటి నొప్పులతో బాధపడింది. కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి ఫోన్ చేయడంతో స్పందించిన సిబ్బంది ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే పురిటినొప్పులు ఎక్కువ కాగా అంబులెన్స్‌లో ప్రసవం జరిగింది. మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు ఈఎంటి పండరీ, పైలట్ నస్రుల్ల ఖాన్ తెలిపారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ 70వ జన్మదిన వేడుకలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అభిమానులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని కేక్ కట్ చేసి ఒకరికి ఒక్కరు కేక్ తినిపించుకుంటు కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కసాల బుచ్చిరెడ్డి, చింత సాయి నాథ్, నరహరి రెడ్డి, విజేందర్ రెడ్డి, వెంకన్న, నర్సింలు, భిరయ్యా యాదవ్, కొండల్ రెడ్డి, ప్రభాకర్, మధుసూదన్ రెడ్డి, విఠల్, ఖాజా ఖాన్, కృష్ణ గౌడ్, కౌన్సిలర్లు శ్రీకాంత్, అశ్విన్, విష్ణు, నాయకులు ప్రభూ గౌడ్, జలెందర్, మసూద్, వాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల భూములను కాపాడండి

**పేద రైతు గిరిజనలకు నష్టం జరగకూడదు**
**మాజీ జెడ్పీటిసి బానోతు కొండ**



**వాస్తవ నేస్తం,బోనకల్:** గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కాపాడాలని మాజీ జెడ్పీటిసి బానోత్ కొండ బోనకల్ తాసిల్దార్ పొన్నం చందర్ ను కోరారు. శనివారం గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతు వేదికలో జరిగిన సభలో మాజీ జడ్పీటిసి బానోతు కొండ మాట్లాడుతూ... గతంలో గిరిజనులకు ప్రభుత్వం సాగు చేసుకునేందుకు బోనకల్ నుండి ఆలపాడు వెళ్లే రోడ్డులో కొంతమంది గిరిజనులకు సాగు భూమిని ఇచ్చి పట్టాలు కూడా ఇచ్చిందని కానీ అది పోడు భూమి కావడంతో పంట సరిగా పండక కొంతమంది ఖాళీగా ఉంచారని, అదే తరుణంలో తెలంగాణ ఏర్పడక ముందు కాంగ్రెస్ పార్టీ హయాంలో మధిర ఎమ్మెల్యే బట్టి విక్రమార్క ఉన్నప్పుడు ఆ భూముల్లో పాల డైరీ తెస్తానంటూ కొంతమంది భూములను తీసుకొని అక్కడ శంకుస్థాపన చేయటం జరిగిందని అన్నారు. అప్పుడు ఆ క్రమంలో ఎవరికైతే భూమి నష్టం జరుగుతుందో ఆ భూమికి బదులు మరొక చాట భూమి కల్పించి పాల డైరీలో ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు బానోతు కొండ తెలిపారు. ఆ తర్వాత క్రమంలో తెలంగాణ వచ్చిన తర్వాత అక్కడ పాల డైరీ రాలేదని, తదుపరి కొంతమంది గిరిజన రైతులు సాగు చేసుకుంటున్నారని కొండ పేర్కొన్నారు. కానీ మరలా ఇప్పుడు భట్టి విక్రమార్క పాల డైరీ కోసం పరిశీలిస్తున్నట్టు సోషల్ మీడియా ద్వారా తెలిసిందని, మేము పాల డైరీ కి వ్యతిరేకం కాదని కానీ భూమి కోల్పోతున్న గిరిజన రైతులకు మరొకచోట భూమి ఇచ్చి పాల డైరీలో ఉద్యోగం కల్పించి బట్టి విక్రమార్క ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, దానికి అధికారులు కూడా సహకరించాలని తాసిల్దార్ చందర్ ను మాజీ జడ్పీటిసి బానోతు కొండ కోరారు. రెక్కాడితే గాని డొక్కాడని గిరిజన రైతులు భూమిని నమ్ముకుని బతుకుతున్నారని వారికి నష్టం జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులతో పాటు అధికారులతో పై కూడా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ చందర్, ఆర్ఐ గుగులోతు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మాజీ సర్పంచ్ సైదా నాయక్, గిరిజన నేతలు గుగులోతు పంతు నాయక్, గుగులోతు నాగేశ్వరరావు, బానోత్ శ్రీనివాసరావు, గుగులోతు స్వామి, గుగులోతు నరేష్, భూక్యా విచ్చేశ్వరరావు నాయక్, భూక్య సైదా, బానోతు మురళి , గుగులోతు శ్రీను తదితరులు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్**



**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జాలోద్దీన్ లతో కలిసి నెన్నెల్, భీమిని పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించి 5%వా% అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయిన కేసుల, పోలీస్ స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని సీఐ, ఎస్సై లకు సూచించారు. ఈ సందర్భంగా ఏసీపీ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నందు 5స్, ఫంక్షన్ వర్టికల్స్ అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించు కోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో వర్టికల్స్ వారిగా వారి విధులు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయో ఎస్సై ని అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బంది కి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహిస్తున్నాయని, తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. గుడుంబా, గంజాయి, నకిలీ విత్తనాల తయారీ అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. సిబ్బంది అందరూ బాధ్యతయుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ కి మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ అన్ని పోలీస్ స్టేషన్ లపరిధిలో నకిలీ విత్తనాల విక్రయం, అక్రమ రవాణా చేస్తూ రైతులను మోసగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పీడీ యాక్ట్ పెడతామని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ హెచ్చరించారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో నకిలీ విత్తనాల విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించినా, సరఫరా చేసిన పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ లో నకిలీ విత్తనాల సరఫరా, ఉత్పత్తి, ఎవరైన వ్యాపారులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే ప్రజలు కూడా పోలీసు వారికి సహకరిస్తూ చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు తమ గ్రామాలలో జరిగినట్లయితే అట్టి సమాచారం కూడా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీ.ఐ శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జాలోద్దీన్, భీమిని ఎస్ఐ ప్రశాంత్, నేన్నల్ ఎస్ఐ శ్యామ్ పటేల్, ఉన్నారు.

## రెడీమిక్స్ లారీ డ్రైవర్ కి న్యాయం చేసిన రవిసింగ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా రెడీ మిక్స్ లారీ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి దగ్గర హుస్సేన్ అనే వ్యక్తి డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా అతను పని చేశాడు. హుస్సేన్ కొన్ని అనువార్య కారణాలవల్ల డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది. హుస్సేన్ కు రావలసిన గత సంవత్సరం డిసెంబర్ నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా లారీ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపాడు. తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి హుస్సేన్ కు జరిగిన అన్యాయం చెప్పుకున్నాడు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి దగ్గరికి వెళ్లి హుస్సేన్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ హుస్సేన్ కి ఇప్పించడం జరిగింది. హుస్సేన్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్ కుమార్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాలాజీ వైన్స్ పై చర్యలు తీసుకోవాలి

**ఎస్సై కు వినతి పత్రం అందజేసిన పిడికిటి గోపాల్ చౌదరి**



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** నియోజకవర్గంలోని కెపిహెచ్బి కాలనీ, థర్డ్ ఫేస్ ఎల్ఐజి ప్లాట్స్ నందు సాయి బాలాజీ వైన్స్ ఏర్పాటు చేయడం వలన చుట్టుపక్కల నివసించుచున్న కుటుంబీకులకు శాంతి భద్రతలు లోపించాయి తాగుబోతులు విచ్చలవిడిగా ప్రవర్తించడం వలన ఆడపిల్లలు, స్కూల్ విద్యార్థులు భయంగా జీవిస్తున్నారు. ప్రతిరోజు ఏదో ఒక గొడవ, అల్లర్లు జరుగుతున్నాయి. మరి ముఖ్యంగా గుడి కి పక్కనే ఈ వైన్ ఉండడం వలన గుడికి వచ్చే భక్తులు భయపడుతున్నారు. వాళ్ల మనోభావాలు దెబ్బతింటున్నాయి. ప్రభుత్వం నిబంధనల ప్రకారం బడికి దగ్గర, గుడికి దగ్గరలో ఎటువంటి మద్యం దుకాణాలు ఉండకూడదు అన్న నిబంధనలను కూడా తుంగలో తొక్కి ఈ వైన్స్ ని ఏర్పాటు చేశారు. దీనివలన ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోయింది. దారిన పోయే వాహనదారులు, ఫ్యామిలీస్ గా ఉన్నవాళ్లు బాగా ఇబ్బంది పడుతున్నారు. తమరు దయచేసి ఆ షాపు మీద తగిన చర్యలు తీసుకోవాలని కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కి లెటర్ పూర్వకంగా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు పిడికిటి గోపాల్ చౌదరి శనివారం వినతి పత్రాన్ని అందజేశారు.

## ఎమ్మెల్యే గాంధీ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** 60 ఏళ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను 14 ఏళ్ళల్లో నెరవేర్చిన ఉద్యమ నేత, తెలంగాణ ఉద్యమ రథసారథి తెలంగాణ జాతిపిత, జన హృదయ నేత , తెలంగాణ రాష్ట్ర ప్రధాత,బంగారు తెలంగాణ నిర్మాత, కారణ జన్ముడు, భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 వ జన్మదినం సందర్భంగా వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు ప్రత్యేక పూజలు



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ పుట్టినరోజు సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కూకట్పల్లిలోని ప్రశాంత్ నగర్లో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తన ప్రాణాలు సైతం అడ్డుపెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని కెసిఆర్ లేకుంటే నేడు తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేది కాదని అంతేకాకుండా కేవలం పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కూడా కేసీఆర్కే చెల్లుతుందని నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణి అన్న నినాదంతో ముందుకు వెళుతూ అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి నేడు తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చిన ఘనత కేవలం కేసీఆర్ దే అని అన్నారు. ఆయన కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

**కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ**



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో సుమారు 34లక్షల రుపాయలతో మహవీర్ చౌరస్తా నుండి స్వచ్ఛ్ మార్ట్ వరకు జరిగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఓపెన్ మోరి గా ఉండేదని ఓపెన్ మోరి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కునేవారని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ సహకారంతో 23వ వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుంచుతానని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులల్లో నాణ్యత పాటించాలని మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్, కాంట్రాక్టుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ లావణ్య మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**వాస్తవ నేస్తం,బోనకల్:** రాపల్లి నుంచి జాలిముడి రోడ్డుకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు రాపల్లి కాంగ్రెస్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు గంగవరపు ప్రసాద్, ఏనుగు జనార్ధన్, నాయకులు తోట చలపతిరావు, చావా కృష్ణయ్య, చల్లా బాబు మోదుగు రామకృష్ణ తదితరులు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాపల్లి నుంచి జాలిముడి రోడ్డు అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దశలో భట్టివిక్రమార్కకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసిన మీదట 1.91 కిలో మీటర్లకు గాను రూ. 171.25 లక్షలను మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఇందుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులు మల్లు నందిని, పైడిపల్లి కిషోర్కుమార్, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కలకోట నుంచి రాపల్లి రోడ్డు నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని వారు భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన నీలం మధు ముదిరాజ్

వాస్తవ నేస్తం,పటాన్చెరు: ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన యువనేత నీలం మధు ముదిరాజ్ మంత్రి దామోదర రాజనర్సింహని సంగారెడ్డిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతు నీలం మధు ముదిరాజ్ రాకతో పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపడడంతో పాటు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు సహకరిస్తుందన్నారు. పటాన్ చెరు నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నాయకులు, కార్యకర్తలతో ఐక్యమత్యంతో పని చేయాలని సూచించారు. మంత్రి దామోదర సూచనలను విన్న నీలం మధు మంత్రి దామోదర రాజనరసింహ అదేశాలకనుగు ణంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వాగ్దానం చేశారు. దామోదర రాజనరసింహ సలహాలు, సూచనలతో అందరిని కలుపుకుని మెదక్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయ డంలో తన వంతు పాత్రను సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి సహకారంతో ప్రజా పాలనలో బాగస్వామి నై ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు సేవ చేస్తానని, పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో బీసీ గణన చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. బీసీ గణనతో బీసీ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక న్యాయం జరగడంతో పాటు రాజకీయంగా బీసీలు ఎదగడానికి అవకాశం వస్తుందన్నారు. బీసీ గణన నిర్ణయం తీసుకోవడం పట్ల మంత్రి దామోదర రాజనర్సింహకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీ నిర్ణయంతో బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్,నారాయణరెడ్డి,అన్వర్ పటేల్,



తిరుమల్ రెడ్డి,సుంకరబోయిన మహేష్, ప్రభు, మల్లేష్,వంశీ, ప్రశాంత్, శంకర్, గోపాల్, అనిల్, నరేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



వాస్తవ నేస్తం,పటాన్చెరు: బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం పురస్కరించుకుని జిన్నారం గ్రామంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు బ్రేడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కేసీఆర్ నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి,గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,నాయకులు భోజి రెడ్డి,సింహ రెడ్డి,నీలం మోహన్,నాగులూరి నర్సింహ,మాజీ వార్డు సభ్యులు శ్రీధర్ గౌడ్,ఏర్పుల లింగం,బ్రహ్మేందర్ గౌడ్,తోట నర్సింగ్ రావు,భిక్షపతి గౌడ్, జిన్నారం రాము,సంతోష్ గౌడ్,రాజ్ కుమార్,వడ్ల వీరేశ్,దర్గా వెంకటేష్,తోరి వెంకటేష్,ఈదిగాని మల్లేష్,కంది నర్సింగ్ రావు,దుబ్బాక మహేష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,బాలరాం,అశోక్ చారి,పాషా, ఇబ్రహీం,డప్పు భాస్కర్, మల్లేష్, వికాస్, నాని, రోహిత్, భిక్షపతి,మేదరి రామచందర్,లింగం,శ్రీనివాస్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎంపీపీ రవీందర్ గౌడ్



వాస్తవ నేస్తం,పటాన్చెరు: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని కాజిపల్లి, దాచారం, నాల్తూరు, మాదారం, కొడకంచి, శివనగర్, రాలకత్వ, సోలక్పల్లి, ఇమామ్ నగర్, ఉట్ల, మంగంపేట్, జిన్నారం, జంగంపేట్, వావిలాల, లక్ష్మీ గూడెం గ్రామాలలో 2 కోట్ల 50 లక్షల ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో సీసీ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు ప్రభాకర్, గడ్డపోతారం ఎంపీటీసీ జానాబాయి,జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్. ఎంపీడీవో వై. అరుణ రెడ్డి, ఎన్ ఆర్ ఈ జి ఎస్ అసిస్టెంట్ ఆఫీసర్ రామ్మోహన్, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, ఏ ఈ మల్లేష్, డి ఈ సార్, మాజీ సర్పంచులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందూర్ సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజు గౌడ్, రాజగోపాల్ రెడ్డి, జయప్రకాశ్, జిన్నారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, మాజీ ఉపసర్పంచ్ జింకల రవి, రమేష్, కృష్ణారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఎస్పీ నాయకులతో ఎటువంటి చర్చలు జరపకుండా పార్టీ మారిన నీలం మధు

**పటాన్చెరు అసెంబ్లీ ఇంచార్జ్ సుంకు వినయ్ కుమార్**

వాస్తవ నేస్తం,పటాన్చెరు: కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ బిడ్డలను మోసం చేసిందని, ముదిరాజ్ బిడ్డలు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యొద్దు ఓటు వేయమని కాంగ్రెస్ పార్టీ వాళ్లు వస్తే తరిమి కొట్టాలి అని చెప్పిన పటాన్చెరు నియోజకవర్గం బీఎస్పీ ఎమ్మెల్యే కాండేట్ నీలం మధు ముదిరాజ్ ఆరోజు అన్నారు. మళ్లీ ముదిరాజ్ బిడ్డలను మోసం చేసిన అదే కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు వెళ్ళినాడో చెప్పాలేని, ఆత్మగౌరవం లేదా బిఆర్ఎస్ లో ఉన్నప్పుడు కేసీఆర్ కరెక్టు అన్నాడు. నీలం మధు కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి కరెక్టు అన్నాడు. నీలం మధు బీఎస్పీలో టికెట్ రాగానే బీసీ ఎస్సీ ఎస్టి మైనారిటీ లకు న్యాయం జరుగుతుందని అన్నాడు. నీలం మధు ఇన్ని పార్టీలు ఇన్ని రంగులు మార్చడం ఎవరికోసం..?? సొంత లాభం కోసమా లేదా కార్యకర్తలను మధ్య పెట్టడం కోసమా..? అని పటాన్చెరు అసెంబ్లీ ఇంచార్జ్ సుంకు వినయ్ కుమార్ ప్రశ్నించారు. ఏ పార్టీలు కూడా నీలం మధుకు పటాన్చెరు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదు. అప్పుడు తల్లి లాంటి పార్టీ బీఎస్పీ నీలం మధుని దగ్గరకు చేర్చుకొని ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. కానీ ఇప్పుడుబీఎస్పీ నాయకులతో ఎటువంటి చర్చ జరపకుండా తల్లి లాంటి బిఎస్పిని కాదని మళ్లీ తనను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం సరైనది కాదన్నారు. రాజకీయాలలో నిలకడ లేని వ్యక్తి నిజమైన నాయకుడు ఎప్పటికీ కాలేదని, రానున్న రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారు అని అన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీపీ



వాస్తవ నేస్తం,అనంతగిరి: మండలం పాలరం గ్రామం లో రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో 10 లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణం కొరకు మంజూరు అయ్యాయని, సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూసుకు శ్రీనివాస్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి రామకోటయ్య,మొక్క కాశీ గౌడ్, బెల్లంకొండ పరశురాములు, మట్టపల్లి సైదులు, రెడ్డిమల్ల ఏడుకొండలు, గ్రామ కార్యదర్శి రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైన సమ్మక్క సారలమ్మ గద్దెలు

- మరో మేడారం ఎడ్ బిడ్ తండా
- మూడు రోజుల పాటు జాతర

వాస్తవ నేస్తం,ముధోల్: మండలంలోని ఎడ్ బిడ్ తాండ గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరకు గద్దెలు ముస్తాబైనట్లు దేవదాయ స్థాప కులు రేణుకమ్మ తెలిపారు. ఈ జాతరకు నియోజకవర్గ కేంద్రమైన ముధోల్, బాసర,తానూర్, కుంటాల, లోకేశ్వరం,కుబీర్, బైంసా, నిజామాబాద్, హైదరాబాద్ పట్టణాల నుండి కాకుండా మహారాష్ట్ర లోని ముంబై, ధర్మబాద్ ప్రాంతాల నుండి భారీగా సంఖ్యలో భక్తులు సమ్మక్క- సారాలమ్మలను దర్శించుకుంటారు అని తెలిపారు. సమ్మక్క-సరలమ్మ లు కోరిన కోరికలు తీర్చి అమ్మవారిని భక్తుల నమ్మకం. ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతుందన్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెలను 21 తేదీన కనక వనం గద్దెపైకి వచ్చును, సరళమ్మ దేవత గద్దే పైకి వచ్చును. 22వ తేదీన శ్రీ సమ్మక్క గద్దె పైకి వచ్చును, 23వ తేదీన శుక్రవారం భక్తులు సమ్మక్క -సారలమ్మ దేవతలకు ఓడి బియ్యం నిలువెత్తు బంగారం బోనాలు మేకలతో మొక్కులను సమర్పించబడును అని అన్నారు. చివరి రోజైన




24వ తేదీన శనివారం సమ్మక్క సారలమ్మ తిరిగి వనప్రవేశంగా వెళతారు. దింతో ఈ జాతర నాలుగు రోజులపాటు ఎంతో వైభవంగా జరుగుతుందని నిర్వాహకురాలు తెలిపారు.

# సమాజాభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు తోడ్పాటును అందించాలి





**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

వాస్తవ నేస్తం,సంగారెడ్డి: సమాజాభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు తోడ్పాటును అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి,తో కలిసి సిఎస్ఆర్ నిధుల సేకరణ పై అధికారులు, పరిశ్రమ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను సేకరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంబంధిత శాఖల అధికారులకు, పరిశ్రమ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు వినియోగించేలా చూడాలన్నారు. సిఎస్ఆర్ నిధులను విద్యా, వైద్య సదుపాయాల కోసం ఖర్చు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా హాస్టల్స్, ఆసుపత్రులు, అదనపు తరగతి గదులు, విద్యాసంస్థలు ఆస్పత్రులలో కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కోసం వినియోగించేలా చూడాలన్నారు. జిల్లాలోని ఆయా పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ కింద ఇవ్వాల్సిన నిధులు, ఇప్పటివరకు ఇచ్చినవి, ఇంకాఇవ్వాల్సిన బకాయలపై దృష్టి సారించాలన్నారు. ఆయా నిధులతో గుర్తించిన పనులను చేయాలని లేదా జిల్లా యంత్రాంగం చేసేలా సహకరించేలా పరిశ్రమల యాజమాన్యాలకు సూచించాలన్నారు. సిఎస్ఆర్ నిధుల వినియోగంలో స్థానికంగా పరిశ్రమ ఉన్న ప్రాంతానికి, జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చేలా క్లస్టర్ ఇన్చార్జ్ అధికారులు చైతన్య పరచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పరిశ్రమల శాఖ జీఎం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శాఖల అధికారులు, సిపిఓ, వివిధ పారిశ్రామిక ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో బాలికలు ముందుండాలి

వాస్తవ నేస్తం,సంగారెడ్డి: సమాజ నిర్మాణంలో బాలికలు ముందండాలని విద్యాధికారి అంజయ్య అన్నారు. శనివారం సదాశివపేట పట్టణంలో జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడారు. బాలికలు బాగా చదివి ఉన్న స్థానంలోకి ఎదగాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. దేశ ప్రగతికి బాలిక విద్య ఎంతో ముఖ్యమని సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీశ్వర్ తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతిలో 100 శాతం ఫలితాలు వచ్చాయని, ముగ్గురు బాలికలకు 10 జీపీఏ సాధించారని తెలిపారు. అనంతరం బాలికలు చక్కని సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, సంగమేశ్వర్ ఉపాధ్యాయులు, సిఆర్పి రాజేశ్వర్ పాల్గొన్నారు.



http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



## స్థానిక వార్తలు

### నైక్‌లో వేలాది ఉద్యోగులకు ఉద్వాసన



**న్యూయార్క్ :** ప్రముఖ స్పోర్ట్‌వేర్ ఉత్పత్తుల తయారీదారు నైక్ ప్రపంచ వ్యాప్తంగా తమ కంపెనీలో పని చేస్తున్న వారిలో రెండు శాతం మందికి ఉద్వాసన పలికనుంది. దాదాపు 1600 కంటే ఎక్కువ సిబ్బందిని తొలగిస్తున్నట్లు ఆ సంస్థ చేసింది. వ్యయ నియంత్రణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 2023 మే 31 నాటికి నైక్ కంపెనీలో దాదాపు 83,700 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో 12వేల మంది కంపెనీ ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్నారు. కంపెనీ తొలగించనున్న ఉద్యోగులలో స్టోర్ ఉద్యోగులు, స్టోర్ మేనేజర్‌లు లేదా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సిబ్బంది ఉన్నారని తెలుస్తోంది. మొత్తం రెండు దశల్లో ఉద్యోగుల తొలగింపు ఉంటుందని నైక్ తెలిపింది. తొలి దశ ఫిబ్రవరి 16 నుంచే ప్రారంభమవుతుందని వెల్లడించింది. ఇక రెండో విడత తొలగింపులు నాలుగో త్రైమాసికం చివరి నుంచి ఉంటాయని పేర్కొంది. మూడవ త్రైమాసికంలో ఉద్యోగుల ఖర్చుల 400 మిలియన్ డాలర్ల నుంచి 450 మిలియన్ డాలర్ల వరకు పెరిగిందని తెలిపింది.

### పేటియం ఫాస్టాగ్ జారీపై నిషేధం



**న్యూఢిల్లీ :** పేటియం పేమెంట్ బ్యాంక్ లిమిటెడ్ (పిపిబిఎల్) మరో ఎదురు దెబ్బ తగిలింది. తాజాగా ఫాస్టాగ్‌లు జారీ చేయకుండా నిషేధం విధించారు. ఎన్‌హెచ్‌ఎఐకి చెందిన ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్‌సిఎల్) అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటియం బ్యాంక్‌ను తొలగించింది. పిపిబిఎల్‌పై ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో ఐహెచ్‌సిఎల్ ఈ నిర్ణయం తీసుకుంది. తాము ప్రకటించిన 32 బ్యాంకుల నుంచే ఫాస్టాగ్‌లు తీసుకోవాలని సూచించింది. భారత్‌లో ఎనిమిది కోట్ల మందికి పైగా ఫాస్టాగ్ వినియోగదారులు ఉన్నారని ఎన్‌హెచ్‌ఎఐ ఉన్నతాధికారి తెలిపారు. ఫాస్టాగ్ జారీల్లో పేటియంకు 30 శాతం వాటా ఉందన్నారు. గతేడాది జనవరిలో కూడా ఓ సారి పేటియం ఫాస్టాగ్‌ల జారీపై ఆంక్షలు విధించింది. ఇటీవల ఆర్‌బిఐ దాదాపు అన్ని పేటియం సేవలపై ఆంక్షలు ప్రవేశపెట్టింది. ఫిబ్రవరి 29 తర్వాత కొత్త అకౌంట్స్, డిపాజిట్లు, క్రెడిట్ ట్రాన్సాక్షన్స్ జరుపొద్దని జనవరి 31న ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఆ సంస్థ ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపగా.. మరోవైపు స్టాక్ మార్కెట్‌లో పేటియం షేరు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటుంది. ఆర్థిక అవకతవకలు, మనీలాండరింగ్ కేసులో పేటియం అధికారులను ఇడి విచారిస్తోన్న విషయం తెలిసిందే.

# ప్రయాణికుల రాకపోకల్లో రికార్డ్ సృష్టించిన హైదరాబాద్ విమానాశ్రయం

హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రయాణికుల రాకపోకలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఎయిర్ పోర్ట్ మీదుగా ప్రయాణికుల పెరుగుదల ఇతర విమానాశ్రయాలతో పోల్చినట్లయితే అధికంగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. 2024 జనవరిలో హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 21.8 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించినట్లు తెలుస్తోంది. అయితే గత ఏడాది ఇదే నెలతో పోల్చితే ప్రయాణికుల సంఖ్యలో 14% వృద్ధి నమోదైనట్లు నివేదికలు వెల్లవుతున్నాయి. కాగా, హైదరాబాద్ నుంచి వివిధ దేశాలైన అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, యూకే వంటి దేశాలకు ఉన్నత చదువుల నిమిత్తం వెళ్లే విద్యార్థుల సంఖ్య కూడా భారీగానే పెరిగింది. అయితే ఇటీవల నుంచి హైదరాబాద్ నుంచి ఇతర దేశాలకు విమానా సర్వీసులు పెరిగినే నేపథ్యంలో ప్రయాణికుల రాకపోకలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూకే.. వంటి దేశాలకు ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. వ్యాపార కార్యకలాపాల నిమిత్తం ఇతర దేశాలకు వెళ్లే వారి సంఖ్యా ఎక్కువగా ఉన్నట్లు సంబంధిత వర్గాలు వివరిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 10 నెలల్లో ఇప్పటి వరకు అంటే 2023 ఏప్రిల్ నుంచి 2024 జనవరి నెలాఖరు వరకు ఈ



ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించిన ప్రయాణికుల సంఖ్య 2.07 కోట్లకు పైగా ఉంది. ఈ సంఖ్య గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే 21% అధికమే. ఇక హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గత నెల 30న అత్యధికంగా 536 విమానాలు రాకపోకలు కొనసాగినట్లు ఎంజీఆర్ గ్రూప్ వెల్లడించింది.

# గో ఫస్ట్‌పై అజయ్ సింగ్ ఆసక్తి

**న్యూఢిల్లీ:** గత మేలో కార్యకలాపాలు నిలిపివేసిన, దివాలా ప్రక్రియలో ఉన్న విమానయాన సంస్థ గో ఫస్ట్‌ను సొంతం చేసుకోవడం కోసం బిజీ బీ ఎయిర్‌వేస్‌తో కలిసి స్పైస్‌జెట్ అధిపతి అజయ్ సింగ్ వ్యక్తిగత బిడ్ దాఖలు చేశారు. స్పైస్‌జెట్ కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటం గమనార్హం. ఈ కంపెనీ వ్యయ నియంత్రణ కోసం 1000 మంది సిబ్బంది తొలగింపుతో పాటు మరికొన్ని చర్యలు తీసుకుంటోంది. అదనపు నిధులనూ సమీకరిస్తోంది. ఈ దశలో గో ఫస్ట్‌పై అజయ్‌సింగ్ ఆసక్తి తెలపడం గమనార్హం. ఆర్థిక సమస్యల కారణంగా గతేడాది మే 3న గో ఫస్ట్ తన సేవలను నిలిపివేసి, అదే నెల 10న ఎన్‌సీఎల్‌టీకి దివాలా దరఖాస్తు సమర్పించింది. మరో వైపు, షార్జాకు చెందిన స్కై వన్ ఎఫ్‌జడ్‌ఈ కూడా గో ఫస్ట్ కోసం బిడ్ దాఖలు చేసినట్లు ఆ కంపెనీ ఛైర్మన్ జైదీప్ మిర్చానందాని తెలిపారు. ఈ సంస్థ కార్గో చార్టర్స్‌తో పాటు వివిధ విమానయాన సేవలను అందిస్తోంది. అంతక్రితం ఆఫ్రికాకు చెందిన సఫ్రిక్ ఇన్వెస్ట్‌మెంట్ కూడా గో ఫస్ట్ కొనుగోలుపై ఆసక్తి చూపినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కొత్త విమానయాన కంపెనీకి స్పైస్‌జెట్ ఒక నిర్వహణ భాగస్వామిగా సిబ్బంది, సేవలు, నైపుణ్యాన్ని అందజేస్తుంది. తద్వారా వ్యయ నియంత్రణ, ఆదాయ వృద్ధితో పాటు మార్కెట్‌లో కంపెనీ స్థానం బలోపేతం కాగలద'ని స్పైస్‌జెట్ పేర్కొంది. అందులో




బిజీ బీకి సంబంధించిన వివరాలను మాత్రం వెల్లడించలేదు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వద్ద లభించిన సమాచారం ప్రకారం.. 2017 ఏప్రిల్ 19న బిజీ బీ కంపెనీ ఏర్పడింది. 'గోఫస్ట్‌కు దేశీయ, అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఉన్న స్లాట్లు, అంతర్జాతీయ రద్దీ హక్కులున్నాయి. అంతక్రితమే 100 ఎయిర్‌బస్ నియో విమానాలకు ఆర్డరు కూడా ఇచ్చింది. ఈ విశ్వసనీయ బ్రాండ్‌కు పునరుజ్జీవం ఇచ్చే విషయంలో, భాగస్వామిని అవుతుండడం సంతోషంగా ఉంద'ని ఈ సందర్భంగా అజయ్ సింగ్ పేర్కొన్నారు.

## యశస్వీ వీరోచిత సెంచరీ.. గిల్ ఫిఫ్టీ..

# రాజ్‌కోట్‌లో పట్టుబిగించిన భారత్

రాజ్‌కోట్‌లో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా పట్టుబిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసిన భారత్ రెండో ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్(104 : 133 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లు) విధ్వంసక సెంచరీకి తోడూ శుభ్‌మన్ గిల్(65 నాటౌట్) హాఫ్ సెంచరీ బాదడంతో భారీ స్కోర్ చేసింది. 2 వికెట్ల నష్టానికి 196 రన్స్ కొట్టింది. దాంతో, ఆట ముగిసే సరికి రోహిత్ సేన ఆధిక్యం 322 పరుగులకు చేరింది. వైజాగ్ టెస్టులో డబుల్ సెంచరీతో చెలరేగిన యశస్వీ రాజ్‌కోట్‌లోనూ వీరంగం సృష్టించాడు. రెండో ఇన్నింగ్స్‌లో సిక్సర్లతో విరుచుకు పడిన యంగ్‌స్టర్ ఈ సిరీస్‌లో రెండో సెంచరీ కొట్టాడు. టీ20 తరహాలో ఇంగ్లండ్ బౌలర్లన ఊచకోత కోసిన యశస్వీ.. మార్క్ వుడ్ బౌలింగ్‌లో బౌండరీతో శతకం పూర్తి చేసుకున్నాడు. 122 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో సుదీర్ఘ ఫార్మాట్‌లో మూడో శతకం ఖతాలో వేసుకున్నాడు.

వరుసగా 6, 4, 4

రోహిత్ శర్మ(30) ఔటయ్యాక కొంతసేపు నిదానంగా ఆడిన యశస్వీ ఒక్కసారిగా వేగం పెంచాడు. అండర్సన్ బౌలింగ్‌లో వరుసగా 6, 4, 4 బాదిన యశస్వీ.. ఆతర్వాత హార్ట్లేను ఉతికారేస్తూ రెండు సిక్సర్లు కొట్టాడు. దాంతో, స్కోర్ బోర్డు ఒక్కసారిగా పరుగులు పెట్టింది. ఆట కాసేపట్లో ముగుస్తుందనగా యశస్వీ రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. ఆ తర్వాత వచ్చిన రజత్ పాటిదార్(0) డకౌట్‌గా వెనక్కి పంపాడు. నైట్ వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్(3 నాటౌట్) జాగ్రత్తగా వికెట్ కాపాడుకున్నాడు. ఓవర్‌నైట్ స్కోర్ 207 2 తో మూడో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ అనూహ్యంగా 319 పరుగులకే ఆలౌటయ్యింది. ఓపెనర్ బెన్ డకెట్(153) ఔటయ్యాక.. బెన్ ఫోక్స్(13)తో కలిసి కెప్టెన్ బెన్ స్టోక్స్(41) ఇన్నింగ్స్ నిర్మించాడు. అయితే.. లంచ్ తర్వాత పేసర్ సిరాజ్, జడ్డూ విజృంభించడంతో 20 పరుగుల వ్యవధిలో నాలుగు వికెట్లు కోల్పోయింది.



## స్పోర్ట్స్

# అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నా.. ఈసారి నో యూటర్న్



పశ్చిమ బెంగాల్ క్రీడా శాఖ మంత్రి మనోజ్ తివారీ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో బిహార్‌తో మ్యాచ్ తనకు చివరిదని తేల్చి చెప్పాడు. శనివారం మనోజ్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. అందులో తన రంజీ కెరీర్.. ఈడెన్ గార్డెన్స్‌తో తనకున్న అనుబంధాన్ని చెప్పాడు. నిరుడు వీడ్కోలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న మనోజ్ తివారీ ఈసారి నో యూటర్న్ అంటున్నాడు. 2006లో రంజీల్లో అరంగేట్రం చేసిన తివారీ 2008లో టీమిండియా జెర్సీవేసుకున్నాడు. అయితే.. అతడికి కేవలం 12 వన్డేలు, 3 టీ20లు ఆడే అవకాశం వచ్చింది. భారత జట్టు తరఫున 2015లో జింబాబ్వేపై చివరి మ్యాచ్ ఆడేసిన తివారీ రంజీలపై దృష్టి పెట్టాడు. ఈ సీజన్‌లో అతడు పది వేల పరుగుల మైలురాయికి చేరుకున్నాడు. ఈ కుడి చేతివాటం బ్యాటర్ 141 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. 30 సెంచరీలు, 45 హాఫ్ సెంచరీలు బాదాడు. టీమిండియాలో చోటు కోల్పోయిన తివారీ ఐపీఎల్‌లో మెరిశాడు. ఢిల్లీ డేర్‌డెవిల్స్ , కోల్‌కతా నైట్ రైడర్స్ కింగ్స్ ఎలెవన్ పంజాబ్ రైసింగ్ పూణే సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించాడు.

## అదరగొట్టిన అన్మోల్, అష్మిత.. తొలిసారి ఫైనల్లో భారత్

మలేషియాలో జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్‌లో భారత మహిళా షట్లర్లు అద్భుతం చేశారు. క్వార్టర్ ఫైనల్లో హాంకాంగ్‌ను చిత్తు చేసిన షట్లర్లు సెమీఫైనల్లోనూ రఫ్ఫాడించారు. దాంతో, ఈ టోర్నీలో తొలిసారి ఫైనల్లో అడగు పెట్టి చరిత్ర సృష్టించారు. దాంతో, ఈసారి కనీసం వెండి పతకం రావడం పక్కా. శనివారం జరిగిన సెమీఫైనల్లో యువకెరటం అష్మిత చలిహ అన్మోల్ ఖార్బ్‌లు అదరగొట్టారు. 3-2తో జపాన్ క్రీడాకారుణులపై గెలుపొందారు. దాంతో, ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్‌లో భారత జట్టు తొలిసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. సింగిల్స్‌లో ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు సింగిల్స్‌లో ఓటమిపాలైంది. జపాన్ ప్లేయర్ అయ ఒహొరిపై మెరుగైన రికార్డు ఉన్నసింధు 13-21, 20-22తో మ్యాచ్ చేజార్చుకుంది. కానీ, డబుల్స్‌లో గాయత్రి గోపిచంద్, జోలి ట్రెస్సాలు గెలుపొందడంతో భారత జట్టు ఫైనల్‌కు చేరుకుంది. అద్భుత విజయంతో తొలి పతకం ఖరారు చేశారు. గ్రూప్



దశలో బలమైన చైనా కోటను బద్ధలు కొట్టిన మన షట్లర్లు శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో హాంకాంగ్‌ను 3-0తో చిత్తుగా ఓడించారు. ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు అష్మిత చలిహ డబుల్స్ క్రీడాకారిణులు అశ్విని పొన్నప్ప, తనీషా క్రాస్టోలు హాకాంగ్ ప్లేయర్లను మట్టికరిపించారు.



# వార్ 2 షూటింగ్ 23 నుంచి ప్రారంభం

జనవరిలో 'ఫైటర్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చిన హృతిక్ రోషన్... వెంటనే తన కొత్త సినిమా షూటింగ్ కోసం రెడీ అవుతున్నాడు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ లీడ్ రోల్స్‌లో 'వార్ 2' చిత్రం తెరకెక్కనున్న విషయం తెలిసిందే.అయాన్ ముఖర్జీ రూపొందిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని ఎదురుచూస్తున్నారు అభిమానులు. హృతిక్ కూడా ఈ మూవీ కోసం గత కొద్దిరోజులుగా జిమ్‌లో కష్టపడుతున్నాడు. అదే సమయంలో కాలికి గాయమైంది. నడుముకు బెల్ట్, క్రచస్ సపోర్ట్‌తో నిలుచున్న ఫొటోను అతను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో.. ఇప్పుడప్పుడే 'వార్ 2' షూటింగ్ మొదలయ్యే అవకాశాలు లేవని అభిమానులు నిరాశపడ్డారు. అయితే శుక్రవారం ఈ మూవీ షూటింగ్ గురించి మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. ఈనెల 23 నుంచి హృతిక్.. షూటింగ్‌లో జాయిన్ అవబోతున్నట్టు ప్రకటించారు. ఈ షెడ్యూల్‌లో తన ఇంట్రడక్షన్‌కు సంబంధించిన యాక్షన్ సీన్స్ తీయబోతున్నారట. రెండు వారాల పాటు ఈ షూట్ జరగనుందని సమాచారం. యశ్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ స్పై యూనివర్స్‌లో ఏజెంట్ కబీర్ పాత్రలో హృతిక్ నటించనున్నాడు. 2019లో వచ్చిన 'వార్' చిత్రానికి ఇది సీక్వెల్. వచ్చే ఏడాది ఆగష్టు 14న రిలీజ్ కానుంది.



# టాలీవుడ్‌లో హీరోయిన్ల పరిస్థితి ఇదీ

## తెలుగు ఇండస్ట్రీపై విషం కక్కిన రాధికా ఆప్టే..

టాలీవుడ్ సినిమాలపై ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మంచి గిరాకీ ఉంది. తెలుగు ఇండస్ట్రీ నుంచి మంచి సినిమాలు వస్తాయని.. నటీనటులు, టెక్నీషియన్లు నిబద్ధతతో పనిచేస్తారని ఒక నమ్మకం ఉంది. దానికి తగ్గట్టుగానే బాహుబలి, ఆర్ఆర్ఆర్, పుష్ప వంటి సినిమాలు ఉండటంతో ఇప్పుడు అందరి చూపు టాలీవుడ్‌పైనే ఉంది. ఇలా తన ఖ్యాతిని అంతకంతకు పెంచుకుంటూ పోతున్న తెలుగు ఇండస్ట్రీపై రాధికా ఆప్టే విషం కక్కారు. టాలీవుడ్‌లో హీరోయిన్లను చాలా దారుణంగా చూస్తారని.. వాళ్లకు షూటింగ్స్ విషయంలో క్లారిటీ ఉండదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాధికా ఆప్టే గతంలోనే చేసినప్పటికీ.. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. రక్త చరిత్ర సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైన రాధికా ఆప్టే.. తెలుగుతో పాటు హిందీ, బెంగాలీ, మరాఠీ, తమిళం, మలయాళం సినిమాల్లో నటించింది. హాలీవుడ్‌లోనూ సత్తా చాటుతోంది. ఇన్ని భాషల్లో నటించినప్పటికీ తాను ఎక్కువగా ఇబ్బంది పడింది మాత్రం తెలుగు సినీ ఇండస్ట్రీలోనే అని రాధికా ఆప్టే ఓ ఇంటర్వ్యూలో పేర్కొంది. టాలీవుడ్‌లో మహిళల పాత్రలకు పెద్దగా ప్రాధాన్యత ఉండదని సంచలన వ్యాఖ్యలు చేసింది. సెట్స్‌లో హీరోయిన్‌ను మూడో వ్యక్తిగా మాత్రమే చూస్తారని విమర్శించింది. టాలీవుడ్‌లో పురుషాధిక్యం అధికంగా ఉంటుందని ఆరోపించింది. ఇక షూటింగ్స్ విషయంలోనూ టాలీవుడ్‌లో క్లారిటీ ఉండదని పేర్కొంది. ఇష్టానుసారంగా షూటింగ్‌లను రద్దు చేస్తారని.. ఒకవేళ షూటింగ్ క్యాన్సిల్ చేసినా కూడా దానిపై కనీస సమాచారం ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విధమైన ఇబ్బందులు తనకు చాలాసార్లు ఎదురయ్యాయని అన్నారు. దీంతో ఆ ఇండస్ట్రీలో తన అవసరం అంతేనని గ్రహించి దూరంగా ఉన్నానని పేర్కొన్నారు. టాలీవుడ్ ఇండస్ట్రీని అందరూ పొగుడుతుంటే.. రాధికా ఆప్టే మాత్రం ఇలా విమర్శించడం ఇప్పుడు సంచలనంగా మారింది.

# ఆ విషయంలో తగ్గేదేలే..

తెలుగు సినీ ప్రేక్షకులకు హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. కాజల్ ప్రస్తుతం వరుసగా సినిమాలలో నటిస్తూ దూసుకుపోతున్న విషయం తెలిసిందే. తేజ దర్శకత్వంలో వచ్చిన లక్ష్మీ కల్యాణం సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది కాజల్. కళ్యాణ్ రామ్ హీరోగా 2007లో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. కానీ కాజల్ నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఆ తర్వాత 2009లో హీరో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో మగధీర చిత్రంలో హీరోయిన్ గా నటించింది. ఆ దెబ్బకు కాజల్ కు టాలీవుడ్ లో మంచి బ్రేక్ వచ్చి పడింది. దాంతో ఈ చిన్నదాని క్రేజ్ పెరిగిపోయింది. ఆ తర్వాత మహేష్ బాబు, రామ్ చరణ్, ఎన్టీఆర్, ప్రభాస్, అల్లు అర్జున్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది కాజల్. 2010లో ఈమె తమిళ హీరో సూర్య తమ్ముడు కార్తీ సరసన నా పేరు శివ చిత్రంలో నటించింది. ఈ సినిమా తో కోలీవుడ్ లోకి అడుగుపెట్టింది. అక్కడ కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. తెలుగు, తమిళ్ భాషలతో పాటు హిందీలోనూ సినిమాలు చేసింది కాజల్ అగర్వాల్. ఇకపోతే కాజల్ వ్యాపారవేత్త గౌతమ్ కిచ్లూని 2020లో కరోనా లాక్ డౌన్ సమయంలో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి 2022 ఏప్రిల్ 19న మగబిడ్డ జన్మించాడు. ఆ సమయంలో సినిమాకు బ్రేక్ ఇచ్చింది కాజల్. ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్ ని స్టార్ట్ చేసిన కాజల్ ప్రస్తుతం వరుసగా అవకాశాలను అందుకుంటూ దూసుకుపోతున్నారు.





# ఆరంభం మూవీ టీజర్ రిలీజ్ చేసిన నాగచైతన్య

మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ ముఖ్యపాత్రల్లో అజయ్ నాగ్ వి తెరకెక్కిస్తున్న డిఫరెంట్ థ్రిల్లర్ 'ఆరంభం'. అభిషేక్ వి.టి నిర్మిస్తున్నారు. శుక్రవారం ఈ మూవీ టీజర్‌ను నాగచైతన్య విడుదల చేశారు. యాక్షన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో టీజర్ చాలా ఆసక్తిగా ఉందని, రామాయణ కథను వినిపిస్తూ, ఇంటర్ కట్స్‌లో విజువల్స్ చూపించడం డిఫరెంట్‌గా ఉందని టీమ్ అందరికీ బెస్ట్ విషెస్ చెప్పాడు నాగచైతన్య. ఇప్పటిదాకా వినని ఒక కథ చెబుతానంటూ ఒక మహిళ చెప్పే కథతో టీజర్ మొదలైంది. 'శ్రీరాముడు తన అవతారం చాలించి వైకుంఠానికి వెళ్లే సమయంలో.. హనుమంతుడు తనను వెళ్లనివ్వడని తన ఉంగరాన్ని ఓ పుట్టలో జారవిడుస్తాడు. ఆ ఉంగరం తెచ్చేందుకు వెళ్లిన హనుమంతుడికి పాతాళలోకంలో అనేక ఉంగరాలు కనిపిస్తాయి. అవన్నీ శ్రీరాముడివే అని వాసుకి చెబుతుంది' అనే వాయిస్ వినిపిస్తుంటే... జైలు, ఒక కేసు వివరాలు, గ్రే షేడ్స్ ఉండే పాత్రలు, జరగనివి జరిగినట్లు అనిపించే డెజావు ఏంటి అనే అంశాలు చూపించారు. సినిమాటోగ్రఫీ, మ్యూజిక్ ఆకట్టుకున్నాయి.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com